www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

**Published From :** Hyderabad -Vijaywada - Hyderabad - Delhi - Bengaluru
శుక్రవారం 04, జూలై, 2025 | పేజీలు :12



# ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

హైదరాబాద్: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణలో పర్యటిస్తున్నారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. ఇవాళ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సామాజిక న్యాయ సభకు హాజరవుతారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఈసభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది కాంగ్రెస్. స్టేడియంలో ఏర్పాట్లను కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగే కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనం, బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తరలిరావాలని పీసీసీ పిలుపునిచ్చింది. జైబాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సభ జరుగనుంది. ఇందు కోసం తెలంగాణ జిల్లాల నుంచి జన సమీకరణ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల అమలు, వాటి ఫలితాలను ఈసభ ద్వారా ప్రజలకు వివరించనున్నారు. ఆరు గ్యారంటీ పథకాల అమలు తీరును, ప్రభుత్వ పాలన విజయాలను చెప్పే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ సభ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, యువత, కార్మికులు, రైతులను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. దీంతో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల విమర్శలను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తిప్పికొట్టే అవకాశం ఉంది.

మల్లికార్జున్ ఖర్గే ఇవాళ ఉదయం గాంధీ భవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొంటారు. రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో జరిగే మీటింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ నుంచి ఏఐసీసీలో ప్రాతినిధ్యంవహిస్తున్న కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, రేణుకా చౌదరి, జానారెడ్డి వంటి కొందరు సీనియర్ నేతలు పాల్గొంటారు. ఈ సమావేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై పూర్తి స్థాయిలో సమగ్ర విశ్లేషణ చేయనున్నారు. ప్రభుత్వ పాలనాతీరును, ప్రజా స్పందనను సమీక్షించనున్నారు. పార్టీలో అంతర్గత సమస్యల పరిష్కారంపైన ఈ సమావేశంలో చర్చకు వచ్చే ఛాన్స్ ఉంది. పార్టీకి ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎదుర్కొనే వ్యూహాలపై చర్చ జరగనుంది. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై ఖర్గే ఈ సమావేశంలో దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. అనంతరం ఖర్గే గాంధీ భవన్‌లోనే పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సీఎం, పీసీసీ చీఫ్, సీనియర్ మంత్రులు సహా టీపీసీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారు. ఈ సమావేశంలో వారి నుంచి అభిప్రాయాలు, ఆలోచనలు, సూచనలు స్వీకరిస్తారు. పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలను సంసిద్ధం చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. పార్టీలో ఐక్యతను, క్రమశిక్షణను పెంపొందించేలా అఖిల భారత అధ్యక్షుడు ఖర్గే పలు సూచనలు చేసే అవకాశం ఉంది.

దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను పటిష్ఠం చేసే కార్యక్రమాల్లో భాగంగా, తొలిసారిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే క్షేత్ర స్థాయి నాయకత్వాన్ని నేరుగా కలిసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ నాయకత్వం ఇలాంటి సభ నిర్వహించలేదని చెబుతున్నారు. జిల్లా, బ్లాక్, గ్రామ అధ్యక్షులను ఈ సమావేశం ద్వారా ఖర్గే నేరుగా కలవనున్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను సమీక్షించడం, సంస్థాగత లోపాలను సరిదిద్దేలా మార్గనిర్దేశం చేయడం, గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేసే వ్యూహాలను ఇక్కడ చర్చించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశాలను, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పార్టీ అధ్యక్షుడు సూచనలు ఇవ్వనున్నారు.



## మూడేళ్లలో ఆర్ఆర్ఆర్ పూర్తి : కోమటిరెడ్డి

హైదరాబాద్: ఆర్ఆర్ఆర్ మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ నెలలో గడ్కరీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుస్తామని.. ఆర్ఆర్ఆర్‌కు అనుమతులు తెచ్చుకుంటామన్నారు. గురువారం ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో హ్యామ్ రోడ్ల ప్యాకేజీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత రావు ,ఈఎన్సీటీ జయ భారతి, సీఈలు మోహన్ నాయక్, లక్ష్మణ్, రాజేశ్వర్ రెడ్డి పలువురు ఎస్ఈలు, ఈ.ఈ, ఏ.ఈ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. హ్యామ్ రోడ్లను ఫైనల్ చేశామని.. త్వరలోనే టెండర్లు పిలుస్తామని చెప్పారు హ్యామ్ రోడ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్‌లో పనులు మొదలు పెడతామని వెల్లడించారు. హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపురేఖలే మారిపోతాయని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల్లో హ్యామ్ మోడలల్లో రోడ్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు. మూడున్నరేళ్లలో ఆర్అండ్‌బీ ద్వారా 12 వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ ఉందన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీ ఆన్ గోయింగ్ పనులకు రూ.300 కోట్లు విడుదల చేశారని చెప్పారు మంత్రి కోమటిరెడ్డి. ఈసందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం విమర్శలు చేశారు మంత్రి కోమటిరెడ్డి. కేసీఆర్ ఆర్ అండ్ బీని గాలికి వదిలేశారని విమర్శించారు. 42 బ్రిడ్జ్‌లను అప్రూవల్ లేక వదిలేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో ఆర్ అండ్ బీలో ఎలాంటి వివాదాలు లేకుండా పోస్టింగ్స్, ప్రమోషన్స్ ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం కనీసం ఏఈలను కూడా రిక్రూట్ చేయలేదని విమర్శించారు. రోడ్లు వేసేది ప్రజల కోసమని.. తమకు పేరు కోసం కాదన్నారు.

# దేశానికే ఫ్యూచర్ సిటీ హైదరాబాద్: సీఎం రేవంత్



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ విషయంలో కీలక విషయాలు చెప్పారు. దేశంలోని ఇతర నగరాలతో హైదరాబాద్ పోటీ పడటం లేదని, ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడుతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కుతో పాటు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. తమ ప్రభుత్వం దేశానికే ఒక 'ఫ్యూచర్ సిటీ'ని అందిస్తోందని చెప్పారు సీఎం రేవంత్. రానున్న వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'విజన్2047' ప్రణాళికను రూపొందించామన్నారు. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశీ కన్సల్టెంట్లు పని చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పించి, వారి వ్యాపారాలు లాభదాయకంగా సాగేలా చూసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అభివృద్ధిలో తెలంగాణ.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలతో పోటీ పడుతోందని తెలిపారు. అత్యధికంగా బంగారం కొనేవాళ్లలో తెలుగు మహిళలదే తొలి స్థానం అని వెల్లడించారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలోనే ఓ వ్యాపార కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అందులో భాగంగా మహేశ్వరం ప్రాంతంలో నాలుగో నగరాన్ని నిర్మించే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. గతంలో కుతుబ్ షాహీలు, నిజాం నవాబులు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలను నిర్మించారని వెల్లడించారు. చంద్రబాబు, వైఎస్ఆర్ ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో సైబరాబాద్ ను నిర్మించారన్నారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగో నగరాన్ని నిర్మించి, భారత్ కు ఫ్యూచర్ సిటీని అందించనుందని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్ అభివృద్ధి కోసం.. తమ ప్రభుత్వం ఎంతకైనా ముందుకు వెళ్తుందని వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తయారీ రంగం 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని వివరించారు. ప్రభుత్వం ఇటీవల గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ2025ను ఆమోదించిందని గుర్తుచేశారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం 4,200 దరఖాస్తులు రాగా, వాటిలో 98 శాతం దరఖాస్తులను కేవలం 15 రోజుల్లోనే పరిష్కరించామని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పారదర్శకంగా, వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.





# నాకేం తెలియదు.. కేటీఆర్ చెప్పినట్లే చేశా అరవింద్‌కుమార్

హైదరాబాద్: తెలంగాణలో సంచలన సృష్టించిన ఫార్ములా ఈ రేసు కేసులో దూకుడు పెంచింది ఏసీబీ. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, బీఎల్ఎన్ రెడ్డిని ప్రశ్నించిన ఏసీబీ.. గురువారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ని విచారించింది. ఈరేస్ కేసులో ఏ2 గా ఉన్న అరవింద్ కుమార్‌ను ఏసీబీ అధికారులు 6 గంటలకు పైగా ప్రశ్నించారు. ఈకేసులో ఏ 1గా ఉన్నమాజీ మంత్రి కేటీఆర్, ఏ3 బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అరవింద్ కుమార్‌ను విచారించారు ఏసీబీ అధికారులు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి ఎఫ్ఈఓ కంపెనీకి నిధుల మళ్లింపు విషయంలో ఆర్థిక శాఖ అనుమతి, ఎన్నికల నిబంధనలు పాటించకపోవడంపై ఆరా తీశారు. అయితే నిధుల మళ్లింపులో తన ప్రమేయం లేదని బిజినెస్ రూల్స్, ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని కేటీఆర్ కు చెప్పానని అరవింద్ కుమార్ విచారణ చెప్పినట్లు తెలుస్తోంది. అప్పటి మున్సిపల్ మంత్రిగా ఉన్న కెటీఆర్ వాట్సాప్ ఆదేశాల ప్రకారమే తాను నిధులు మళ్లించినట్టు ఆయన చెప్పారు. మున్సిపల్ మంత్రి హోదాలో తనకు వాట్సాప్ సందేశం పంపారు అని అరవింద్ కుమార్ తెలిపినట్లు తెలుస్తోంది. రూ 45 కోట్ల నిధులు విదేశీ కంపెనీ FEO కి నిధులు విడదల చేయాలని కెటీఆర్ ఆదేశించినట్టు అరవింద్ కుమార్ విచారణ సందర్భంగా ఏసీబీ అధికారులకు చెప్పారు. తనకెలాంటి స్వార్థం లేదని మంత్రి చెప్పినట్టు నడుచుకున్నాను తప్పితే వేరే ఉద్ద్యేశ్యం లేదని ఏసీబీ అధికారులకు ఐఏఎస్ అధికారి చెప్పారు. ఈ మేరకు ఇవాళ అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ను రికార్డు చేసిన ఏసీబీ అధికారులు ఆయన్ను తిరిగి పంపిచేశారు.

అయితే ఇప్పటికే ఈ కేసు విషయంలో రెండుసార్లు ఏసీబీ విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణ చేస్తున్న సమయంలో కెటీఆర్ ఇచ్చిన వాగ్మూలం ప్రకారం అరవింద్ కుమార్ ను గురువారం విచారించిన ఏసీబీ.. మరోసారి కేటీఆర్, అరవింద్ కుమార్ లను కలిపి విచారణ చేసే అవకాశముందని తెలుస్తోంది. ఫార్ములా ఈ కారు రేస్ కేసును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. క్యాబినెట్ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్ రేసు కోసం నిధులు మళ్లించడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుబడుతోంది. అరవింద్ కుమార్ సమాధానాల నేపథ్యంలోచార్జిషీట్ వేయడానికి ఏసీబీ సిద్ధమైంది. తర్వాత ఎవరిని ప్రశ్నించబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది.

# పాశమైలారం ప్రమాదంపై ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఫ్యాక్టరీ దగ్గర ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

రెస్క్యూ బృందాలు. వర్షం కురుస్తుండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. బాధితుల కుటుంబ సభ్యులు కంపెనీ ముందు పడిగాపులు కాస్తున్నారు. తమ వారి ఆచూకీ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

మరోవైపు, ఈ దుర్ఘటనలో మరణించిన వారి మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. మృతదేహాలు తీవ్రంగా కాలిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉండటంతో వైద్యులు డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మృతుల బంధువుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరించి, వాటితో సరిపోల్చిన తర్వాతే మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. ఈ ప్రక్రియ సంక్లిష్టంగా ఉండటంతో కొంత ఆలస్యం అవుతోందని అధికారులు చెబుతున్నారు.

ఈ క్రమంలో తాజాగా మరో 5 మృతదేహాలను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. దీంతో ఇప్పటి వరకు మొత్తం 11 మంది మృతదేహాలను వారి బంధువులకు అప్పగించినట్లయింది. మరో 18 మృతదేహాలు పటాన్‌చెరు ఆసుపత్రి మార్చురీలోనే ఉన్నాయని, వాటి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. ప్రమాదంలో గల్లంతైన మరో 11 మంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

**మీనాక్షి ఎంట్రీతో వివాదం**

పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి మదీనాగూడలోని ప్రణం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, తదితర నాయకులు పరామర్శించారు. ప్రణం ఆస్పత్రి ఎండీ డాక్టర్ గౌరవ్ ను అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. సిగాచి పరిశ్రమలో పేలుడుపై మంత్రి దామోదర రాజనరసింహ.. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్‌కి వివరాలు ఇవ్వడంపై వివాదం రాజుకుంది. ఆమె ఏ హోదాలో ఆస్పత్రికి వచ్చారని.. బాధితులను పరామర్శించారని ప్రశ్నిస్తున్నారు కొందరు. ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌కి ప్రభుత్వంలో మంత్రి హోదాలో ఉన్న రాజనరసింహ బ్రీఫింగ్ ఇవ్వడాన్ని తప్పుబడుతున్నారు ప్రతిపక్షనేతలు.

మరోవైపు సిగాచి ఘటనలో ప్రతి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం మానవత్వంతో ఆలోచిస్తున్నదన్నారు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. క్షతగాత్రులకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనరసింహ, తాము ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య సేవల పై అధికారులతో మాట్లాడుతున్నామని చెప్పారు. అయితే భారీ భవనాలు కుప్పకూలడంతో శిథిలాల తొలగింపు ప్రక్రియ కొంత ఆలస్యం జరుగుతుందన్నారు.

**కోటి రూపాయల పరిహారం ప్రకటించిన యాజమాన్యం**

సిగాచి పరిశ్రమ ప్రమాదంపై యాజమాన్యం ఎట్టకేలకు స్పందించింది. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున భారీ పరిహారాన్ని ప్రకటించింది. గాయపడిన వారి పూర్తి వైద్య ఖర్చులతో పాటు వారి కుటుంబాల పోషణ బాధ్యతను కూడా తామే చూసుకుంటామని హామీ ఇచ్చింది .ఈ మేరకు కంపెనీ సెక్రటరీ వివేక్, స్టాక్ మార్కెట్లకు ఓ లేఖ ద్వారా వివరాలను తెలియజేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కోటి రూపాయల పరిహారంతో పాటు, అన్ని రకాల బీమా క్లెయిమ్‌లను కూడా చెల్లిస్తామని ఆ ప్రకటనలో హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని, వారు కోలుకునే వరకు వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 40 మంది కార్మికులు మరణించారని, మరో 33 మంది గాయపడ్డారని కంపెనీ తన ప్రకటనలో పేర్కొంది.

# అరా మస్తాన్ ఫోన్ కాల్స్ ట్యాప్...?

**టీపీఎన్, హైదరాబాద్ :**



రాజకీయ వ్యూహకర్త అరా మస్తాన్‌కు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆయన మొబైల్ ఫోన్ 2020 నుంచి నిఘా కింద ఉందని ఉన్నతాధికారులు ధృవీకరించారు. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం చట్టవిరుద్ధంగా నిర్వహించిన నిఘా కార్యకలాపాల ద్వారా మస్తాన్‌తో సహా అనేక ఉన్నత రాజకీయ నాయకులతో జరిగిన సంభాషణలు రికార్డు చేయబడ్డాయని షాకింగ్ వివరాలు వెల్లడించాయి.

దర్యాప్తు వర్గాల ప్రకారం, అరా మస్తాన్ ఫోన్ నిఘా 2023 సెప్టెంబర్ నుంచి సక్రియంగా జరిగింది, అయితే గత మూడు సంవత్సరాలుగా ఆయనపై నిఘా ఉందని డేటా సూచిస్తోంది. 2023 నవబర్‌లో మస్తాన్, అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు మరియు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలతో ఫోన్ సంభాషణలు జరిపినట్లు దర్యాప్తు కనుగొన్నది, ఇవి ప్రభాకర్ రావు బృందం రహస్యంగా రికార్డు చేసింది.

దర్యాప్తు బృందం అరా మస్తాన్‌ను దాదాపు రెండు గంటలపాటు ప్రశ్నించింది మరియు ట్యాప్ చేయబడిన కాల్స్‌కు సంబంధించిన ఆడియో క్లిప్‌లు మరియు మెటాడేటాను ఆయనకు చూపించినట్లు తెలిసింది. రికార్డింగ్‌లు విన్నప్పుడు మరియు తనపై నిర్వహించిన నిఘా యొక్క విస్తృతిని తెలుసుకున్నప్పుడు మస్తాన్ షాక్‌కు గురైనట్లు సమాచారం.మస్తాన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయ నాయకులు మరియు అనుచరులతో జరిపిన వందలాది ఇన్‌కమింగ్ మరియు అవుట్‌గోయింగ్ కాల్స్ ట్యాప్ చేయబడినట్లు దర్యాప్తు Io కనుగొనబడింది. తెలంగాణ ఉప ఎన్నికల సమయంలో మస్తాన్ మరియు కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన కాల్స్ అన్నింటినీ నిఘా నెట్‌వర్క్‌లో భాగమైన ప్రణీత్ రావు రికార్డు చేసినట్లు అనుమానం ఉంది.

మస్తాన్ యొక్క వివరణాత్మక స్టేట్‌మెంట్ ఇప్పుడు రికార్డులో ఉండటంతో, గత ప్రభుత్వ పదవీకాలంలో వ్యవస్థాగత రాజకీయ నిఘా కార్యకలాపాలు జరిగిన సంభావనను ఈ దర్యాప్తు తీవ్రమైన మలుపు తీసుకుంది. రాబోయే రోజుల్లో ఈ కేసుకు సంబంధించిన మరిన్ని వ్యక్తులను సమన్ చేసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణకు ద్రోహం చేస్తున్నాయ్..!

(మొదటి పేజీ తరువాయి)

కోవర్టులు ఉన్నరు తెలంగాణలో అంటున్న అనిరుద్.. ఆ కోవర్టు ఎవరో చెబితే బాగుటుందని డిమాండ్ చేశారు హరీశ్‌రావు. ఆద్రోహులు ఎవరో తెలంగాణ ప్రజానికానికి అర్థం అవుతుందన్నారు. కృష్ణాలో గత పదేండ్లలో ఎప్పుడూ వాడనంత తక్కువ నీటిని 28శాతం వాడిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఉన్న తాత్కాలిక ఒప్పందం ప్రకారం కూడా నీళ్లు వాడని దద్దమ్మ ప్రభుత్వం మీది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మధ్య ఉన్న లవ్ ఏంది..? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. వాళ్ళిద్దరి మధ్య ఉన్న ఫెవికాల్ బంధమేంటో అర్థమవ్వట్లేదన్నారు. మేడిగడ్డలో ఒక పిల్లర్ కుంగితే, రెండ్రోజుల్లో కేంద్ర సంస్థల్ని పిలిపించిన కిషన్‌రెడ్డి.. ఎస్ఎల్‌బీసీ మొత్తానికే కూలిపోతే, ఎన్డీఎస్ఏకి లేఖ ఎందుకు రాయలేదు? అని కిషన్‌రెడ్డిని ప్రశ్నించారు హరీశ్‌రావు. ఎస్ఎల్బీసీ భవిష్యత్తు ప్రశ్నార్థకం అయితే ఎందుకు మాట్లాడవు కిషన్ రెడ్డి, 5000 కోట్ల ప్రాజెక్టు ఆగం అయితే ఎందుకు మాట్లాడవు అని క్వశ్చన్ చేశారు హరీశ్. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి తెలంగాణ నీటి ప్రయోజనాలు దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు.



# మాజీ హెచ్ఎండీఏ అధికారి శివబాలకృష్ణ ఇంట్లో ఈడీ సోదాలు

- **బంధువుల ఇళ్లలో కూడా సోదాలు**
- **ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ చర్యలు**
- **డబ్బు ఆర్జన మరియు అవినీతి ఆరోపణలు**

**టీపీఎన్, హైదరాబాద్ :**

మాజీ హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంటిలో మరియు కార్యాలయాలలో డబ్బు ఆర్జన కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలను ముగించింది. యాంటీకరప్షన్ బ్యూరో (ఏసీబీ) దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా మొదలైన ఈ సోదాలు, బాలకృష్ణ బంధువుల ఇళ్లతో సహా అనేక ప్రాంతాల్లో జరిగాయి.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)లో కీలక స్థానంలో ఉన్న శివ బాలకృష్ణ, తన అధికార పదవిని దుర్వినియోగం చేసి కోట్ల రూపాయల విలువైన అక్రమ సంపదను సమకూర్చుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఏసీబీ దర్యాప్తు నుంచి వచ్చిన నమ్మదగిన సమాచారం ఆధారంగా, ఈడీ ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) దాఖలు చేసి, డబ్బు ఆర్జన అనుమానంపై ప్రత్యేక దర్యాప్తును ప్రారంభించింది.ఏసీబీ జనవరి 24న బాలకృష్ణ ఆస్తులతో సహా 20కి పైగా ప్రాంతాల్లో విస్తృత సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో అవినీతికి సంబంధించిన అనేక ఆధారాలు బయటపడ్డాయి. దీంతో ఈడీ జోక్యం చేసుకొని అక్రమ ఆస్తులను చట్టబద్ధమైన హోల్డింగ్‌లుగా మార్చిన అనుమానంపై దర్యాప్తు చేపట్టింది. ఈడీ అధికారులు బాలకృష్ణ మరియు అతని కుటుంబానికి సంబంధించిన పత్రాలు, డిజిటల్ రికార్డులు మరియు రియల్ ఎస్టేట్ పెట్టుబడులను పరిశీలించినట్లు తెలిసింది. మాజీ అధికారి హెచ్ఎండీఏలో తన పదవిని ఉపయోగించి ప్లానింగ్ అనుమతులు మరియు ఆమోదాలను మార్చడం ద్వారా బినామీ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ వెంచర్ల ద్వారా డబ్బు ఆర్జన చేసినట్లు వారు అనుమానిస్తున్నారు.

ఆర్థిక లావాదేవీలను విశ్లేషించడం మరియు పరిశీలించడం ద్వారా ఈ దర్యాప్తు మరింత విస్తరించే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో అక్రమ ఆర్జన నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్న సహచరులు మరియు లబ్ధిదారులను ప్రశ్నించడానికి మరిన్ని సమన్లు జారీ చేసే అవకాశం ఉంది.

# ఈ నెల 14 నుంచి తెల్ల రేషన్ కార్డుల పంపిణీ..!

**టీపీఎన్, సూర్యపేట :**



ఈ నెల 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

**దరఖాస్తుల పరిశీలన**

ఈ నెల 13 వరకు అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు.

**తెల్ల రేషన్ కార్డుల మంజూరు**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుల మంజూరును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, అర్హులైన నిరుపేదలకు వివక్ష లేకుండా కార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు 89.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కేవలం 49 వేల కార్డులు మాత్రమే మంజూరు చేసిందని, అవి కూడా ఉప ఎన్నికల సమయంలో రాజకీయ లబ్ధి కోసం జరిగాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డుల మంజూరును చారిత్రాత్మక అడుగుగా అభివర్ణించారు.

**సన్న బియ్యం పంపిణీ**

రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి, అంటే 3.10 కోట్ల మందికి సన్న బియ్యం అందుతోందని, ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని మంత్రి తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కోసం సంవత్సరానికి 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు.

**అభివృద్ధి పనులు**

అలాగే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూసేకరణలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ పనులను పునఃప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. ఇకపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నెలకు రెండు సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

# ఫార్ములా ఈ కేసులో అరవింద్ కుమార్‌కు మరోసారి ఏసీబీ సమన్లు

**టీపీఎన్, హైదరాబాద్ :**





ఐఏఎస్ అధికారిని గురువారం ఉదయం 11:30 గంటలకు హాజరు కావాలని ఆదేశం కేటీఆర్ ప్రకటన ఆధారంగా అరవింద్ కుమార్‌కు తాజా నోటీసు విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత అధికారికి సమన్లు ఫార్ములా ఈ రేస్ ఆర్థిక వ్యవహారాలు, అనుమతులపై దర్యాప్తు

హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈ రేస్ కేసులో ముఖ్యమైన పరిణామం చోటు చేసుకుంది. యాంటీకరప్షన్ బ్యూరో (ఏసీబీ) సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు మరోసారి నోటీసులు జారీ చేసింది, గురువారం ఉదయం 11:30 గంటలకు ప్రశ్నించడానికి హాజరు కావాలని ఆదేశించింది. ఆయన నెల రోజుల విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన వెంటనే ఈ సమన్లు జారీ అయ్యాయి.

సమాచారం ప్రకారం, మాజీ మంత్రి కె.టి. రామారావు (కేటీఆర్) ఇచ్చిన ప్రకటన ఆధారంగా ఏసీబీ ఈ తాజా నోటీసును జారీ చేసింది. హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ ఫార్ములా ఈ కార్ రేస్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు మరియు అనుమతులపై దర్యాప్తు కేంద్రీకృతమై ఉంది.

ఈ ఈవెంట్ సమయంలో కీలక పరిపాలనా వ్యక్తిగా ఉన్న అరవింద్ కుమార్, నిర్ణయాధికార ప్రక్రియ మరియు ఈవెంట్ సమన్వయంలో పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఉన్నాయి. విధానపరమైన ఆమోదాలు, ఆర్థిక ప్రవాహాలు మరియు రేస్ నిర్వహణకు సంబంధించిన ఇతర అంశాల గురించి అధికారులు ఆయన ప్రశ్నించే అవకాశం ఉంది.

అరవింద్ కుమార్ జూన్ 30న హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు, వెంటనే ఏసీబీ సమన్లు పంపింది. ఈ కేసులో ఇది ఉన్నతాధికారులపై ఏసీబీ చర్య తీసుకున్న మొదటి సందర్భం కాదని గమనించదగ్గ విషయం. గతంలో కేటీఆర్‌ను కూడా ప్రశ్నించారు, ఆయన సాక్ష్యం దర్యాప్తు బృందానికి కొత్త స్పష్టతను తెచ్చినట్లు తెలుస్తోంది. ఈ రౌండ్ ప్రశ్నించడం రేస్ ప్లానింగ్ మరియు అమలులో జరిగిన ఆరోపిత అక్రమాల వెనుక బాధ్యతను నిర్ధారించడంలో కీలకమైనదని అధికారులు సూచిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సమన్లు మరియు వెల్లడిలతో ఈ కేసు మరింత విస్తరించే అవకాశం ఉంది.



# యూరియా కొరతపై కేంద్రానికి తుమ్మల లేఖ

- **1.94 లక్షల టన్నుల పెండింగ్ సరఫరాను వెంటనే అందించాలని కోరిక**

**టీపీఎన్, హైదరాబాద్ :**

తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో యూరియా సరఫరా కొరతను పరిష్కరించాలని కేంద్ర నాయకులకు మరోసారి లేఖ రాశారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్‌లకు సంబోధించిన తాజా విజ్ఞప్తిలో, పెండింగ్‌లో ఉన్న యూరియా కేటాయింపును ఇకపై ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని మంత్రి కోరారు.

ఏప్రిల్, మే, జూన్ నెలలకు తెలంగాణకు మొత్తం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించబడినప్పటికీ, ఇప్పటివరకు కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేయబడ్డాయని మంత్రి తుమ్మల తెలిపారు. దీనివల్ల 1.94 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఏర్పడింది, ఇది కీలకమైన వ్యవసాయ సీజన్‌లో రైతులలో ఆందోళన కలిగిస్తోంది.రైతులు సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో యూరియా సకాలంలో అందుబాటులో ఉండటం విత్తనాలు నాటడానికి మరియు పంట దిగుబడికి అవసరమని ఆయన పరిస్థితి యొక్క తీవ్రతను నొక్కిచెప్పారు. ఈ విషయాన్ని ప్రాధాన్య సమస్యగా భావించి, రాష్ట్రానికి నెలవారీ పూర్తి కేటాయింపు ఆలస్యం లేకుండా చేరేలా చూడాలని తుమ్మల కేంద్ర మంత్రులను కోరారు.తెలంగాణ వ్యవసాయ అవసరాల పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెరుగుతున్న ఆందోళనను మంత్రి యొక్క పదేపదే లేఖలు ప్రతిబింబిస్తున్నాయి.




# రెండేళ్లలో 2 లక్షల ఏఐ నిపుణుల్ని తీర్చిదిద్దడమే లక్ష్యం..!

- **రెండేళ్లలో 2 లక్షల ఏఐ నిపుణుల్ని తీర్చిదిద్దడమే లక్ష్యం..!**
- **గ్లోబల్ ఏఐ కేంద్రంగా తెలంగాణ**
- **"తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

**టీపీఎన్, హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, రాబోయే రెండేళ్లలో 2 లక్షల మంది యువతను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో నిపుణులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని నిర్దేశించిందని రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఏఐ యూనివర్సిటీని త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని టీహబ్‌లో దేశంలోనే మొట్టమొదటి ఏఐఅనుసంధానిత "తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ (టీజీడెక్స్)"ను మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు.

"ఏఐ ఇప్పుడు కేవలం ఎమర్జింగ్ టెక్నాలజీ కాదు; ఇది మానవ జీవనాన్ని పరివర్తన చేసే శక్తి. ఇది అనేక కొత్త అవకాశాలను సృష్టిస్తోంది. ఈ మార్పును స్వీకరించి, తెలంగాణను గ్లోబల్ ఏఐ క్యాపిటల్‌గా రూపొందించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఇందుకోసం 'తెలంగాణ ఏఐ స్ట్రాటజీ అండ్ రోడ్‌మ్యాప్'ను రూపొందించి, దాని దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం" అని ఆయన వివరించారు.

**దేశంలో మొదటి ఏఐ డేటా ఎక్స్ఛేంజ్**

"టీజీడెక్స్ అనేది ఏఐని అందరూ సమర్థవంతంగా ఉపయోగించుకునేలా, సమాజంలోని సమస్యలకు పరిష్కారాలను అందించే డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. జైకా సహకారంతో దీనిని అందుబాటులోకి తీసుకొచ్చాం. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) ఈ రూపకల్పనలో వ్యూహాత్మక సహకారం అందించింది. ఇది దేశంలో మొదటి ఏఐ డేటా ఎక్స్ఛేంజ్. ఇది కేవలం డేటా ప్లాట్‌ఫామ్ మాత్రమే కాదు, ప్రజాస్వామ్య టెక్నాలజీ పౌరసత్వానికి బలమైన పునాది. ప్రభుత్వ శాఖలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశోధకులు, యువత అందరూ ఒకే వంకపై సమస్యలకు పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు ఇది మార్గం సుగమం చేస్తుంది. ఇప్పటికే 480కి పైగా డేటాసెట్‌లు, 3,000కు పైగా ఏఐ స్టార్టప్‌లు ఇందులో భాగస్వాములయ్యాయి" అని శ్రీధర్ బాబు తెలిపారు.

**ఎవరికి లాభం?**

"టీజీడెక్స్ ద్వారా అగ్రిటెక్ స్టార్టప్‌లకు రైతులకు ఉపయోగపడే డేటా అందుతుంది. ఆరోగ్య శాఖకు రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏఐ మోడల్‌లను అభివృద్ధి చేయవచ్చు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఇది తోడ్పడుతుంది. తెలంగాణను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు నూతన ఆవిష్కరణలకు దిక్సూచిగా నిలుస్తుంది. పౌర సేవలను సమర్థవంతంగా ప్రజలకు చేర్చడానికి ప్రభుత్వానికి సహాయపడుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే, సమాచారం అంతా ఒకే చోట అందుబాటులో ఉంటుంది, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం సులభమవుతుంది" అని ఆయన వివరించారు.

**ఐదేళ్లలో 2,000 డేటా సెట్‌ల లక్ష్యం**

"రాబోయే ఐదేళ్లలో టీజీడెక్స్‌లో 2,000 డేటా సెట్‌లను చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పాలనలో ఏఐ వినియోగానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రస్తుతం 30 ఏఐ ఆధారిత ప్రాజెక్ట్‌లను ప్రభుత్వం అమలు చేస్తోంది. త్వరలో క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. పాఠశాల స్థాయి నుంచే ఏఐ నిపుణులను తయారు చేసేందుకు ఏఐఆధారిత అకడమిక్ కరిక్యులమ్‌ను రూపొందించాం" అని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఐటీ సలహాదారు సాయి కృష్ణ, టీహబ్ సీఈవో కవికృత్, టీవర్క్ సీఈవో జోగిందర్, జైకా ప్రతినిధులు టాకూచీ తాకూరో, యుషి నగానో తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ఎస్పీలతో డీజీపీ జితేందర్ సమావేశం

**టీపీఎన్, హైదరాబాద్ :**

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అసిస్టెంట్ ఎస్పీలతోనూ, ప్రొబేషనరీ అసిస్టెంట్ ఎస్పీలతోనూ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్ బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ డివిజన్లకు ఇంచార్జిలుగా పనిచేస్తున్న వీరి నుండి ఆయా ప్రాంతాల్లోని శాంతిభద్రతల పరిస్థితిపై డిజిపి అడిగి తెలుసుకున్నారు. గత 32 సంవత్సరాలకు పైగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవంతో డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్ అసిస్టెంట్ ఎస్పీలకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... అసిస్టెంట్ ఎస్పీలు, ప్రొబేషనరీ అసిస్టెంట్ ఎస్పీలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తద్వారా పోలీస్ స్టేషన్ లోకి వచ్చే బాధితుల పట్ల పోలీస్ సిబ్బంది వ్యవహరించే తీరు తెలుసుకోవచ్చని డిజిపి అన్నారు. అదేవిధంగా కేసుల దర్యాప్తులో నైపుణ్యం సంపాదించవచ్చని సూచించారు. పనితీరును సమర్థంగా నిర్వహిస్తే దాదాపు మరో 30 సంవత్సరాల పాటు ఐపీఎస్ అధికారులుగా ఈ అనుభవం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఐపీఎస్ అధికారులను ప్రజలు ఇతర ఏజెన్సీలు గమనిస్తుంటాయని ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేయాలన్నారు. అసిస్టెంట్ ఎస్పీలు క్రమశిక్షణతో, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించాలని స్పష్టం చేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగైనందున తన పరిధిలోని పోలీస్ స్టేషన్ల తనిఖీ సులభం అవుతుంది అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిందితులను పట్టుకున్నప్పుడు ముఖ్యమైన నేరస్థులు ఎవరో తెలుసుకోవడం ద్వారా డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు. అసిస్టెంట్ ఎస్పీలు చురుగ్గా పనిచేస్తే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. గ్రామ స్థాయి పోలీస్ అధికారులను నియమించుకోవాలని సూచించారు. కళాశాలలు ప్రారంభం కానుండడంతో యాంటీ ర్యాగింగ్ కమిటీ లను ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అసిస్టెంట్ ఎస్పీలు అనుమానాస్పద మరణాల విషయంలో 194 BNSS (174 CRPC ) ని స్పాక్షిక దర్యాప్తు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. సమీక్ష సమావేశంలో అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ లకు తనిఖీలకు వెళ్లినపుడు క్రింది స్థాయికి సిబ్బందికి తగు సూచనలు అందజేయాలని అన్నారు. కేసుల దర్యాప్తులో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. క్రిమినల్ గ్యాంగుల పట్ల, దొంగతనాలు, దోపిడీల అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. మానవ అక్రమ రవాణా అసలు నేరస్తులను పట్టుకోవాలని అన్నారు. మల్టీ జోన్ ల ఐజీపీలు ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్, తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్, ఏఐజి రమణ కుమార్, అసిస్టెంట్ ఎస్పీలు శివం ఉపాధ్యాయ, అవినాష్ కుమార్, ఎస్ శేషాద్రిని రెడ్డి, కాజల్, ఎస్ .చిత్తరంజన్, బి. చైతన్య రెడ్డి, పి. చేతన్ నితిన్, విక్రాంత్ కుమార్ సింగ్, శుభం ప్రకాష్, రాజేష్ మీనా తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.







# మొదటి త్రైమాసికంలో దక్షిణ మధ్య రైల్వేకు అత్యుత్తమ ఆదాయం..!

**టీపీఎన్, సికింద్రాబాద్ :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ వరకు రూ. 5219 కోట్ల స్థూల మూలాధార ఆదాయం, 37.41 మిలియన్ టన్నుల సరుకు రవాణా , రూ. 3457.33 కోట్లు సరుకు రవాణా ఆదాయం, ప్యాసింజర్ విభాగం నుండి రూ. 1485.21 కోట్లు నమోదయ్యాయి. ఇవి ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా సంబంధిత కాలంలో అత్యధికం.

దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో అత్యుత్తమ ఆదాయాన్ని నమోదు చేసింది. జోన్ 2025 ఏప్రిల్ నుండి జూన్ వరకు రూ.5219 కోట్ల స్థూల మూలాధార ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది 202425లో నమోదైన మునుపటి అత్యుత్తమ ఆదాయం రూ.5,156 కోట్ల కంటే 1.2 శాతం ఎక్కువ. ఈ కాలంలో ప్రయాణీకుల ఆదాయం రూ.1485.21 కోట్లు, సరుకు రవాణా ఆదాయం రూ.3457.33 కోట్లు రావడం ద్వారా దీనికి తోడ్పాటు లభించింది. అదేవిధంగా, జోన్ ఇప్పటి వరకు అత్యధికంగా 37.41 మిలియన్ టన్నుల సరుకు రవాణా లోడింగ్‌ను సాధించింది. ఇది 202425లో నమోదైన 35.89 మిలియన్ టన్నుల మునుపటి అత్యుత్తమ లోడింగ్ కంటే 4శాతం ఎక్కువ. జోన్లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన పంథాలను ప్రవేశపెట్టడం, కొత్త గమ్యస్థానాలను జోడించడం ద్వారా సరుకు రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది, ఈ దిశలో నిరంతర ప్రయత్నం ఫలితంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 3 నెలల్లో జోన్ 37.41 మిలియన్ టన్నుల సరుకు రవాణా వస్తువులను రవాణా చేయడం ద్వారా అత్యుత్తమ సరుకు రవాణాను నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో సరుకు రవాణా (35.89 మిలియన్ టన్నుల) కంటే ఇది 1.52 మెట్రిక్ టన్నులు ఎక్కువ. బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్ వంటి అన్ని వస్తువులలో సరుకు రవాణాలో మెరుగుదల స్పష్టంగా కనిపిస్తుంది. జోన్ అదే సమయంలో, అవసరమైన, సాధ్యమైన చోట ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడానికి, నడపడానికి ప్రయాణీకుల ప్రయాణ ధోరణులను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దక్షిణ మధ్య రైల్వే 865 ప్రత్యేక రైళ్లను నడిపి 11.18 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చింది . అదనంగా, జోన్ డిమాండ్, సాధ్యాసాధ్యాలు ఉన్న చోట రైళ్లకు అదనపు కోచ్‌లు జత చేయడంతో వెయిట్‌లిస్ట్ ను తగ్గించ గలిగింది . జోన్ ఈ కాలంలో ప్రయాణీకుల ఆదాయం పరంగా, రూ. 1485.21 కోట్ల ఆదాయాన్ని సాధించింది, ఇది గత సంవత్సరం నమోదైన ప్రయాణీకుల ఆదాయం రూ. 1455.15 కోట్ల కంటే 2శాతం ఎక్కువ .దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సందీప్ మాథుర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఈ రికార్డు స్థాయి ఆదాయాలను సాధించినందుకు సంతృప్తిని వ్యక్తం చేస్తూ దక్షిణ మధ్య రైల్వే బృందాన్ని అభినందించారు. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఉత్తమ పనితీరును సాధించడానికి అన్ని డివిజన్లు, ప్రధాన కార్యాలయాల సిబ్బంది , అధికారులు పనితీరులో ఇదే వేగాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.



# మేడారం జాతరకు డేట్ ఫిక్స్..!

**టీపీఎన్, మేడారం :**
2026 జనవరి 28 నుంచి 31 వరకు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం మహా జాతర తేదీలను పూజారుల సంఘం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తేదిలను ప్రకటించిన పూజారుల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. కోట్ల మంది భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగ కుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్న ట్టు మంత్రి సీతక్క ప్రకటించారు. ఇప్పుడు మహజాతర తేదీలను ప్రకటించడంతో... పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రూ.110 కోట్లతో మేడారం లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.




# లఖ్మాకు మంత్రి సీతక్క పరామర్శ

**టీపీఎన్, రాయపూర్ :**
ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్ సెంట్రల్ జైలులో ఉన్న ఆ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసీ లఖ్మాను మంత్రి సీతక్క బుధవారం పరామర్శించారు. మంత్రి సీతక్క వెంట ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్ల య్య నాయక్, ఇతర నేతలు ఉన్నారు . అనంతరం స్థానిక మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. మాజీ మంత్రి, ఆరు సార్లు ఎమ్మెల్యే, ఆదివాసిల అగ్ర నేతగా ఉన్న కవాసీ లఖ్మాని అకారణంగా అరెస్టు చేశారని విమర్శించారు. రాజకీయ కక్షసా ధింపు చర్యల్లో భాగంగానే లఖ్మాని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తుందాని విమర్శించారు. నిరాధారమైన కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఎలాంటి సాక్షాదారాలులేకుండానే తప్పుడు కేసులతో ఆరు నెలలుగా జైలులో పెట్టార న్నారు. బస్తర్‌లో ఆదివాసీల గొంతుకగా ఉన్న లఖ్మా అక్రమ అరెస్ట్ దారుణమన్నా రు. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలను బీజేపీ ప్రభుత్వం బలవంతంగా తరిమివే స్తోందన్నారు. ఆదివాసీల అణచివేతలో బాగంగానే లఖ్మాపై తప్పుడు కేసులు నమోదు చేశారన్నారు. కవాసీ లఖ్మా కు టుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటామని అన్నారు. ఆయనకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగిస్తా మన్నారు.

# ఖర్గే సభను విజయవంతం చేయండి..!

- **పార్టీ నేతలకు డిప్యూటీ సీఎం పిలుపు**
- **గ్రామస్థాయి నేతలతో నేరుగా ఏఐసిసి అధ్యక్షుడి సమావేశం**
- **దేశంలోనే మొదటిసారి తెలంగాణతో శ్రీకారం**



**టీపీఎన్, హైదరాబాద్ :**
ఈనెల 4న నగరంలోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవం తం చేయాలని గ్రామ శాఖ అధ్యక్షుడు మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. ఈనెల 4న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటన నేపథ్యంలో బుధవారం ఆయన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరా జన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్ర భాకర్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి మీడియాతో మాట్లాడారు. గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది మొదటిసారి అని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రం అనంతరం దేశవ్యాప్తంగా ఈ తరహా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు. నాలుగో తారీఖు సాయంత్రం మూడు గంటలకల్లా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షు లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మె ల్యేలు, ఎంపీలు, మంత్రులు ఒకరికి మరొకరు సమాచారం చేర వేసుకొని సమన్వయంతో సభకు విచ్చేసి విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. గ్రామ శాఖ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు మాట్లాడే కార్యక్ర మానికి మొదటి అవకాశం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినందుకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో నేరుగా కలిసి మాట్లాడే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ నేతలకు పిలు పునిచ్చారు.



# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజ్‌మెంట్..!

- **రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునఃవ్యవస్థీకరణ**
- **నదీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు**
- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**టీపీఎన్, హైదరాబాద్ :**
ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదు ర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మే నేజ్‌మెంట్ అథారిటీ (తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ)ని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారుల ను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ (TGSDMA) ను పునఃవ్యవస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు సీఎం ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదా రులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు.

బుధవారం సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రిగారు మాట్లాడుతూ "వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వ యం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించు కోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలి. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగా లకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమి స్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డు కోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటిక ప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం. నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గు రౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రా లలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చేస్తార నే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరి వాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలిం చడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించా లి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరా లను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తాం." భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చి క్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బా ధితులను రక్షించుకోలేకపోయానని ఈ సంద ర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్ర త్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషన ర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సీపీడీసీఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్ల యిస్ డైరెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నిబద్ధత..!

- **పేదల ఆకలి, బడుగు బలహీన వర్గాల అవసరాలపై దృష్టి**
- **ప్రతి బుధవారం మంత్రులతో ప్రజా ముఖాముఖి కార్యక్రమం**
- **ధరణి సమస్యలతో అత్యధిక వినతులు**




**టీపీఎన్, హైదరాబాద్ :**
తెలంగాణలో అధికారంలో ఉన్నా, లేకపోయి నా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మంత్రి శ్రీహరి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు మంత్రులు ప్రతి బుధవారం ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.సుమారు 90% వినతులు ధరణి సంబంధిత సమస్యలతో వస్తున్నాయని గమ నించడం జరిగింది. పార్టీ నిర్ణయం ప్రకారం, ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు సాగుతున్నా యి. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవాడు నేరుగా మంత్రిని కలిసి తన సమస్యను విన్నవించగల స్థితిని సృష్టించామని, ఇది ప్రజాస్వామ్య బలానికి నిదర్శనమని నాయకులు చెబుతున్నారు. అధికా రంలో ఉన్నంత కాలం ప్రజా సమస్యల పరిష్కా రానికి కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు.

**బనకచర్ల విషయంలో హరీష్‌రావు తడబాటు**

బనకచర్ల విషయంలో బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు కొంత తడబడినట్లు స్పష్టమవుతోం ది. "చేపల పులుసు తిని రాయలసీమను రత్నాల సీమగా మారుస్తామని చెప్పి, 1000 టీఎంసీల నీటిని వృథా చేశారు" అని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. బనకచర్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని వారు సవాలు విసిరారు. వచ్చే వారం కృష్ణా నది జలాలపై పవర్‌పాయిం ట్ ప్రజెంటేషన్ ద్వారా మరిన్ని వివరాలను వెల్ల డించనున్నారు.

**బీజేపీ బీసీల పట్ల పక్షపాతం**

రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో బీజేపీ బీసీల పట్ల పక్షపాత వైఖరిని మరోసారి ప్రదర్శించింద ని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గతంలో బండి సంజయ్‌ను తొలగించి, కిషన్ రెడ్డికి పదవి కట్టబెట్టిన సంగతిని గుర్తు చేస్తూ, కుల గణన సర్వే తర్వాత కూడా బీసీల పట్ల బీజేపీ వివక్ష చూపిందని విమర్శించారు.

**బీఆర్ఎస్‌లో బీసీలకు కీలక పదవులపై చర్చ**

బీఆర్ఎస్ పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ లేదా అధ్య క్ష పదవిని బీసీ నాయకుడికి ఇస్తే సంతోషంగా ఉంటుందని కవితకు కాంగ్రెస్ నాయకులు సూచించారు. కవిత రైల్ రోకో కార్యక్రమం చేపట్టే ముందు, పార్టీలో బీసీలకు కీలక పదవుల గురించి ఆలోచించాలని సలహా ఇచ్చారు.

**పారదర్శక కుల గణన సర్వే**

రాహుల్ గాంధీ సూచనలకు కట్టుబడి, "ఎవరి వాటా వారికి" నినాదంతో తెలంగాణలో పార దర్శకంగా కుల గణన సర్వే నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సర్వే సామాజిక న్యాయం కోసం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.



# రాష్ట్రానికి సరిపడా యూరియాను కేంద్రం ఇచ్చింది: డీకే అరుణ

**టీపీఎన్, హైదరాబాద్ :**

రబీ సీజన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 12 లక్షల టన్నుల యూరియా పంపిణీ చేసిందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. నిజానికి ఈ సీజన్ కోసం రాష్ట్ర రైతాంగానికి సరిపోగా దాదాపు 1.5 లక్షల టన్నుల యూరియా మిగులుతుందని ఆమె అన్నారు. ఇంకా అదనంగా అవసరం అయితే ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వ సిద్ధంగా ఉందన్నారు. D.A.P కోటా 1.50 లక్షల మెట్రిక్ టన్నులు కాగా కేంద్ర ప్రభుత్వం 1.72 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేసిందని చెప్పారు. 2014 నుంచి ఇప్పటి దాకా 12 లక్షల కోట్లకు పైగా ఎరువుల సబ్సిడీ రూపంలో కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆమె తెలిపారు.



# హైదరాబాద్‌కు భారీస్థాయిలో తరలిరావాలి..!

**టీపీఎన్, భద్రాద్రి కొత్తగూడెం :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. ఈనెల 4వ తేదీన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ముఖ్య కార్యకర్తల సమావేశం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ,"రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే గారు తెలంగాణకు వస్తున్నారు. పీసీసీ కార్యవర్గం, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు." ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంటుకు సంబంధించిన సమీక్షా సమావేశం జరిగింది. అందులో శాసనసభ్యులు, పీసీసీ కార్యవర్గ సభ్యులు, వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియం హైదరాబాద్‌లో నిర్వహించదలచిన సమావేశానికి ప్రతి ఒక్కరూ తగిన విధంగా సన్నద్ధం కావాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రణాళికా సమావేశాలలో చురుకుగా పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





## చంద్రబాబును కాపాడటం, కేసీఆర్‌ను తిట్టడమే

# రేవంత్ ఉద్యోగం : గంగుల

**టీపీఎన్, హైదరాబాద్ :**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కాపాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌నే రేవంత్‌రెడ్డి లక్ష్యంగా చేసుకున్నారని సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు మరియు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన గంగుల, సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు శాసనసభ్యులకు ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ (పీపీపీ) ని ప్రజల డబ్బు వృథాగా వెచ్చించినట్లు, కొత్త సమాచారం లేని విఫల ప్రయత్నంగా విమర్శించారు.రేవంత్ రెడ్డి రాజకీయ ఎజెండా సరళంగా ఉందని, అది చంద్రబాబును కాపాడటం, కేసీఆర్‌ను తిట్టడం అని గంగుల ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోలేదని, కేంద్రంతో సమర్థవంతంగా ఎదుర్కోవడంలో విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు హరీష్‌రావు వాస్తవాలను బయటపెట్టిన తర్వాతే ప్రభుత్వం స్పందించాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి రాసిన గత లేఖలో తీవ్రత లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ, వారు నదీ సమస్యల కంటే రోజా చేపల పులుసు గురించి ఎక్కువ మాట్లాడారు.. అని సాంకేతిక జ్ఞానం లేకపోవడాన్ని ఎద్దేవా చేశారు.కేసీఆర్ గతంలో గోదావరి నీటిని ఉపయోగించడంపై చేసిన వ్యాఖ్యలను బనకచర్ల ప్రాజెక్టుకు ఆమోదంగా కాంగ్రెస్ ప్రభుత్వం వక్రీకరిస్తోందని గంగుల ఆరోపించారు. ఈ విషయంపై చర్చించడానికి వెంటనే అసెంబ్లీ సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వచ్చే సోమవారం సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. హరీష్‌రావు బీఆర్ఎస్ తరపున వాస్తవాలను ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారని, రేవంత్ రెడ్డి లేదా ప్రభుత్వ ప్రతినిధి తమ సొంత ప్రజెంటేషన్‌తో స్పందించాలని సవాలు విసిరారు. బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ శాఖ అనుమతి నిరాకరణ బీఆర్ఎస్ నిరంతర ప్రయత్నాలు మరియు రాజకీయ ఒత్తిడి ఫలితమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఇది బీఆర్ఎస్ విజయం అని గంగుల పేర్కొంటూ, ఈ ప్రాజెక్టు శాశ్వతంగా నిలిచిపోయే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వాగ్దానం చేశారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కూడా రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని, కేసీఆర్‌ను నిందించడం కంటే తెలంగాణ నీటి హక్కులను కాపాడటంపై ఆయన దృష్టి సారించడం లేదని విమర్శించారు. చంద్రబాబు గోదావరి ట్రిబ్యునల్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నీటి కేటాయింపును సాధించడానికి బనకచర్ల ప్రాజెక్టును రూపొందించారని ఆరోపించారు. రాష్ట్ర హితాలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్‌గా ఉంటే, సర్వపక్ష బృందాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లలేదని రవిచంద్ర ప్రశ్నించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ కె. సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ తదితర నాయకులు కూడా ఈ విలేకరుల సమావేశంలో పాల్గొని ఇదే ఆందోళనలను వ్యక్తం చేశారు.



# ఎమర్జెన్సీ చీకటి అధ్యాయంగా నిలిచిపోయింది

**టీపీఎన్, హైదరాబాద్ :**

భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయంగా నిలిచిపోయిందన్నారు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు. బీజేపీ మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కేఎంఐటీ కళాశాలలో బుధవారం మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు చాలా చక్కగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రదర్శిస్తున్న తీరు లెజిస్లేటివ్ బిహేవియర్‌కి ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ మాక్ పార్లమెంట్ రాజకీయ అంశం కాదని, ఇది విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే వేదిక అని తెలిపారు. చట్ట సభల్లో మహిళలకు ప్రధాని నరేంద్ర మోడీ 33 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీలు, పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు. పెద్ద కుటుంబాల వారికే రాజకీయాల్లో చోటుంటుందన్న భావన తప్పు అని తెలిపారు. ఆసక్తి, నైపుణ్యం ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశముంటుందన్నారు. ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష పార్టీల్లో చాలా మంది మహిళా ఎంపీలు ఉన్నారన్నారు. మాక్ పార్లమెంట్‌లో స్పీకర్, అధికార పక్షం, ప్రతిపక్షం పాత్రలు నిర్వహించిన విధానం చాలా బాగుందన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి : కిషన్‌రెడ్డి

**టీపీఎన్, హైదరాబాద్ :**

దేశంలో యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యం విలువల పరిరక్షణపై కేఎంఐటీలో బుధవారం మాక్ పార్లమెంట్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన, నీతిమంతమైన రాజకీయాలను ప్రవేశ పెట్టాలన్నదే ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్ష అన్నారు. అందుకే దేశ వ్యాప్తంగా లక్ష మంది యువత రాజకీయాల్లోకి రావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారన్నారు. ఈ మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న యువతీ యువకులు... భవిష్యత్తులో పార్లమెంట్‌లో వాదించాల్సిన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగం అని తెలిపారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి అనేక దేశాల్లో రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మిలటరీ పాలనలతో ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తుండటంతో ఆ దేశాల్లో అంతర్గత సంక్షోభాలు ఏర్పడ్డాయని తెలిపారు. 1975వ సంవత్సరం ఇందిరా గాంధీ హయాంలో రాజ్యాంగాన్ని పక్కన పెట్టి, పౌర హక్కులను అణచివేసి, పత్రికా స్వేచ్ఛను హరించి ఎమర్జెన్సీ విధించారని గుర్తు చేశారు. అంతేకాకుండా లక్షల మందిని అరెస్ట్ చేశారని చెప్పారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను నేటి తరం తెలుసుకోవాలన్న ఉద్దేశంతోనే ఈ మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందిరా గాంధీ పాలనలో అవినీతి, నిరుద్యోగ సమస్యలు విపరీతంగా పెరిగాయన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా విద్యార్థుల నుంచి పెద్దఎత్తున ఉద్యమం చేపట్టారన్నారు. ఆనాడు హైదరాబాద్ నగరంలో కూడా అనేక మంది విద్యార్థి పరిషత్, జన సంఘ్ కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, రిపోర్టర్లు, రాజకీయ నాయకులు లాఠీ ఛార్జ్‌కు గురై, మీసా చట్టం కింద అరెస్టయ్యారని తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా మాట్లాడే హక్కు తమకుందన్న ప్రజలపై ఇందిరా గాంధీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాసిందన్నారు. 1977లో ఎన్నికలు వచ్చాక ఎమర్జెన్సీ ఎత్తివేసినా, అరెస్టయిన వారిలో కొంత మందిని మాత్రమే విడుదల చేశారన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజల మౌలిక హక్కులను హరించిన సంఘటనలను భవిష్యత్ తరాలకు తప్పకుండా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలు, రాజ్యాంగ ఉల్లంఘనలు, ప్రజాస్వామ్య హననాన్ని విచారించేందుకు జనతా ప్రభుత్వం షా కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. కుటుంబ పార్టీలు, అవినీతిపరులు, ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న పార్టీలపై ప్రజలు ఆలోచించాలన్నారు.



# సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేస్తాం : సునీల్ రావు

**టీపీఎన్, కరీంనగర్ :**

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ నగర ప్రజలు.. మాజీ మేయర్ యదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి 100 కోట్ల రూపాయలు విడుదల చేసి అసంపూర్తిగా ఉన్న పెండింగ్, అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నగరపాలక సంస్థ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి నగరపాలక సంస్థకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. నగర వ్యాప్తంగా అభివృద్ధి నిలిచిపోయిందని మండిపడ్డారు. గత ఆరు సంవత్సరాల కాలంలో నగరంలో ఏమైనా అభివృద్ధి పనులు జరిగాయంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో మాత్రమే జరిగాయని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్రం నుండి రూ. 8 వందల కోట్లు విడుదల చేయించడంతోనే స్మార్ట్ సిటీలో నగరం అభివృద్ధి చెందిందన్నారు. దాదాపు 70 చోట్ల కాంట్రాక్టర్లు రోడ్లను తవ్వి వదిలేశారన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కరీంనగర్ నగరం పరిస్థితి ఇలా ఉండగానే రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ చుట్టు పక్కల ఉన్న 5 గ్రామాలను విలీనం చేసి మున్సిపల్ పరిధిని పెంచి నగర పాలక సంస్థ పైన ఎనలేని భారం మోపిందన్నారు. ప్రజా ప్రతినిధులు ఎవరూ కరీంనగర్ నగరాన్ని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో బీజేపీ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.





## నాలుగు కేసుల్లో గంజాయి పట్టివేత..!

# ఏడుగురి అరెస్టు..!

**టీపీఎన్, ఖమ్మం :**

ఖమ్మం ప్రాంతానికి చెందిన వ్యక్తులు ఐదుగురు, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు కలిసి ఒక రూమ్ అద్దెకు తీసుకొని గంజాయి అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్, తన టీమ్‌తో కలిసి అద్దె ఇంటిపై దాడి చేసిన 3.7 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఖమ్మం ప్రాంతానికి చెందిన వ్యక్తులు ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకురావడం అందరు కలిసి గంజాయి అమ్మకాలు చేస్తుంటారు. వచ్చిన లాభాలను అందరు సమానంగా పంచకుంటారు.

ఈ కేసులో ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో శ్రీగిరి సురేష్, షేక్ సోయల్, పోడిల జస్వంత్, పోడిల యశ్వంత్, మల్లంపర్తి సాయి ప్రవీణ్.అందే శ్రీనాథ్, అందేసన్‌సేన్‌లను అరెస్టు చేశారు.

గంజాయి ముఠాను పట్టుకున్న టీమ్ ఏఈఎస్ జీవన్ కిరణ్‌తోపాటు సీఐ సుభాష్ ఇతర సిబ్బంది పాల్గన్నారు.

ఘట్‌కేసర్‌లో 1.4 కేజీల గంజాయి పట్టివేత..

జనగాం ప్రాంతానికి చెందిన నిఖిల్ (20) అనే యువకుడు ఫోటోగ్రాఫర్ వృత్తి చేస్తూ.. మరోవైపు గంజాయి అమ్మకాలు చేపడుతున్నారు. సీఐ బాలరాజు, ఎస్సై రవిలు కలిసి యేన్నంపేట్ ప్రాంతంలో నిందితుడని పట్టుకున్నారు. అతడి వద్ద 1.4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏఈఎస్ జీవన్ కిరణ్ తెలిపారు.

మరో కేసులో 1.250 కేజీల గంజాయి పట్టివేత..

బాలనగర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుబాష్, ఎస్సై వెంకట్ కలిసి స్కూటీపై గంజాయి అమ్మకాలు జరుగుతున్న సమయంలో పట్టుకున్నారు. ఈ కేసులో మమ్మామద్ జమీల్‌ను అరెస్టు చేశారు. కవిత అనే మహిళపై కేసు నమోదు చేసినట్లు ఏఈఎస్ జీవన్ కిరణ్ తెలిపారు.

మరో కేసులో 1.568 కేజీల గంజాయి పట్టివేత..

ధూల్‌పేట్ దేవినగర్‌లో ఒక ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుపుతుండగా. ఎస్టీఎఫ్ ఏ టీమ్ అంజి రెడ్డి సిబ్బంది కలిసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 1.568 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో మనోజ్‌సింగ్‌ను అరెస్టు చేశారు. అరుణబాయి, సుమబాయిలు పరారీలో ఉన్నట్లు తెలిపారు.



## ఆందోళనగా ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి..!

- **వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్న వైద్యులు..**
- **దాతల కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులు..**

తెలుగు చిత్ర పరిశ్రమలో కామెడీ విలన్గా " ఫిష్ వెంకట్ " ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. విలన్ గ్యాంగ్ లో ఉంటూనే తనదైన స్టైల్లో కామెడీని పండిస్తూ ప్రేక్షకులను నవ్వించారు. ముఖ్యంగా వీవీ వినాయక్ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటించిన 'ఆది' సినిమాలో "తొడ కొట్టు చిన్నా" అనే డైలాగ్తో మంచి గుర్తింపు పొందారు. ఆ తర్వాత నుంచి వరుస ఆఫర్లతో టాప్ హీరోలందరి సినిమాల్లో నటించారు. బన్నీ, రెడీ, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్.. సహా ఎన్నో చిత్రాల్లో కనిపించిన ఫిష్ వెంకట్ ఇప్పుడు ఆరోగ్యం విషమించి హాస్పిటల్ బెడ్ పై సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నారు ఫిష్ వెంకట్. గత 9 నెలలుగా కిడ్నీ సమస్యల తో డయాలసిస్ తీసుకుంటున్న వెంకట్, ఇటీవల మళ్లీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఎదుటి వ్యక్తిని కూడా గుర్తుపట్టలేని స్థితికి ఆయన చేరుకోవడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆసుపత్రి ఖర్చులు భరించలేమని.. సాయం చేయాలని దాతలను విజ్ఞప్తిచేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాలుగేళ్ల క్రితం మద్యం కారణంగా షుగర్, కాలు ఇన్ఫెక్షన్ వచ్చాయి. ఆ సమయంలో సినీ ప్రముఖులు, దాతలు కలిసి సాయం చేయడంతో ఆయనకు శస్త్రచికిత్స జరిగి ప్రాణాలు దక్కాయి. ఆపరేషన్ తరువాత సినీ అవకాశాలు తగ్గిపోవడంతో వెంకట్ కుటుంబం ఆర్థికంగా కష్టాల్లోకి వెళ్లింది. అయితే తర్వాత మళ్లీ మందు, సిగరెట్ అలవాట్లు వదలలేకపోయారని.. ఆ కారణం గానే ఈ పరిస్థితి వచ్చిందని

ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త స్నేహితులే ఇంటికి వచ్చి మళ్లీ అలవాటు చేశారని.. కానీ ఇప్పుడు ఆసుపత్రిలో ఉన్నా కూడా ఎవ్వరూ చూడటానికి కూడా రావడం లేదని వాపోయారు. అభిమానులు, సినీ సంఘాలు, దాతలు, ప్రముఖులు, ప్రభుత్వ పెద్దలు తమను ఆదుకోవాలని కోరుతున్నారు. దురలవాట్లు ఎప్పటికైనా జీవితాన్ని నాశనం చేస్తాయని చెప్పడానికి ఇది మరో ఉదాహరణ అంటూ అభివర్ణిస్తున్నారు.

## సినీ ఫక్కీలో గంధం చెక్కల

# స్మగ్లింగ్..!

**టీపీఎన్, చేవెళ్ల :**

మహారాష్ట్ర లోని సంగ్లి జిల్లా హంట్వాడి గ్రామం నుంచి రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామంలోనీ ఆంధ్ర ఫర్వ్యూమ్ ఫ్యాక్టరీకి 1000 కిలోల శ్రీగంధం (తెల్ల గంధం) అక్రమంగా తరలిస్తుండగా మాదాపూర్ యస్ఓటీ, చేవెళ్ల పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు సమాచారంతో వలపన్ని పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ .30 లక్షలు నుంచి రూ .35 లక్షలు వరకూ ఉంటుందని చేవెళ్ల ఏసిపి కిషన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధి లోని బస్తేపూర్ గ్రామ శివారులో వీటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. గంధం చెక్కలను తరలిస్తున్న మినీ లారీని పట్టుకుని, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో డ్రైవర్ అబ్దుల్ అజీజ్, సూపర్వైజర్ సోహెబ్, విజయ్ హనుమంత్ మానె ఉన్నారు . మిగతా ఇద్దరు ఫ్యాక్టరీ ఓనర్ అబ్దుల్ కుర్వి, నేనేజర్ సిద్ధిక్ పరారీలో ఉన్నారు. మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్ లో మాదాపూర్ ఎస్ఓటీ సీఐ సంజయ్, ఎస్ఐ లు సతీష్, అజయ్, సిబ్బంది, రవి కుమార్ ఫారెస్ట్ అధికారి, చేవెళ్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# నాతోనికాదే లలిత..నీనెళ్లిపోతున్నా..!

- **ఖమ్మంలో ఓ తండ్రీ కన్నీటి వ్యథ**

**టీపీఎన్, ఖమ్మం:**

కూసుమంచి మండలం ధర్మాతండాలో జరిగిన కన్నీటి కద ఇది. ఇది తెలుసుకున్న ప్రథివక్కరూ కన్నీరు పెడతారనడంలో అతిశయోక్తి లేదు. మానవత్వం ఉన్న ఎవ్వరికైనా కన్నీరు పెట్టించే సంఘటన. ధర్మాతండాకు చెందిన జర్పుల పరశురాం, లలిత దంపతుల కుటుంభానికి కుమారుడు జర్పుల సందీప్ (22), కుమార్తె సింధు ఉన్నారు. ఎంతో అన్యోన్యంగా కుటుంబం అంతా ఉంటున్నారు. పరశురాం వ్యవసాయం చేసేవారు. సొంత పోలంతోపాటు మరికొంత కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవారు. వచ్చిన డబ్బులతో పిల్లలను చదివిస్తుండేవారు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం ఖమ్మంలో ఎంసెట్ పరీక్షకు హాజరై తిరిగివస్తుండగా సంభవించిన రోడ్డు ప్రమాదంలో జర్పుల సందీప్ (22) అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రగాయాలతో సందీప్ చెళ్లెలు సింధు ఆసుపత్రిలో చేరింది. రోడ్డు ప్రమాదంలో కుమారున్ని కోల్పోయి కృంగిపోయినా.. కుమార్తెను బ్రతికించుకునేందుకు జీవన పోరాటం సాగించిన తండ్రి జర్పుల పరుశురాం. అప్పూసప్పూ చేసి యాభై లక్షలు కూడబెట్టి కుమార్తె సింధూకు శస్త్రచికిత్సలు చేయించారు, శస్త్రచికిత్సల తదనంతరం సాధారణ స్థితికి రాలేదు. ఊపిరి ఉన్నా సింధూ జీవచ్ఛవంలా రెండేళ్లుగా మంచానికే పరిమితమయ్యింది. సింధూ వైద్యఖర్చులు, మందులకు ప్రతి నెలా రూ.60 వేలకుపైగా ఖర్చు అవుతోంది. కూరగాయల సాగు చేసి విక్రయిస్తూ కూతుర్ని బ్రతికించుకునేందుకు శతవిధాలా ప్రయ త్నించారు. అప్పుడికే అప్పుల ఊబిలో కూరుకుకుపోయి కొత్తగా చిల్లిగవ్వ అప్పు పుట్టక వైద్య ఖర్చులు భరించలేని స్థితికి చేరుకున్నాడు. మానసికంగా మనోవేదన చెంది ఆత్మహత్యే శరణ్యమని గత ఆదివారం బావిలోకి దూకి పరశురాం ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లలిత రోదిస్తున్న తీరు వర్ణనాతీతం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని పలువురు కోరుతున్నారు.



# సైదాబాద్‌లో కార్డెన్ సెర్చ్..!

## పోలీసుల అదుపులో 22 మంది అనుమానితులు..!

**టీపీఎన్, హైదరాబాద్ :**

నగర కమిషనర్ ఆదేశానుసారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరేణి వాంబే కాలనీ గుడిసెలలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పర్యవేక్షణలో 230 మంది పోలీసులు ఇంటింటికి వెళ్లి క్షుణ్ణంగా తనిఖీలు చేసి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. తనిఖీల్లో భాగంగా అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న రెండు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు, రెండు ఫిల్లింగ్ పరికరాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. సరైన నెంబర్ ప్లేట్లు, వాహన ధ్రువీకరణ పత్రాలు లేని 4 ఆటోలు, 52 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి, 22 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఐదుగురు రౌడీ షీటర్లను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. హత్యాయత్నం కేసులో తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు డీసీపీ వెల్లడించారు. అనంతరం డీసీపీ చైతన్య మాట్లాడుతూ నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయడం కోసమేనని పేర్కొన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో అదనపు డీసీపీ శ్రీకాంత్, సైదాబాద్, సంతోష్ నగర్ ఏసీపీలు సోము వెంకట్‌రెడ్డి, సుఖదేవ్ సింగ్, ఈస్ట్ జోన్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# కన్నతండ్రినే హతమార్చిన కసాయి కుమారుడు..!



టీపీఎన్, గచ్చిబౌలి : కన్నతండ్రినే హతమార్చిన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు సొంత గ్రామంలో ఉన్న స్థలాన్ని అమ్మి ఆరు లక్షల రూపాయలను ఇంటికి తీసుకొచ్చాడు తండ్రి హనుమంత్ నాయక్ (38). కుమారుడు రవీందర్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడటంతో తీసుకొచ్చిన డబ్బులో నుంచి రెండున్నర లక్షలు ఆన్‌లైన్‌లో పోగొట్టాడు. సదరు డబ్బు విషయమై కొద్ది రోజులుగా తండ్రి అడుగుతుండగా స్నేహితుడికి అవసరం ఉంటే ఇచ్చాను అని చెబుతూ కాలయాపన చేశాడు రవీంద్రర్ నాయక్. తండ్రి పదేపదే డబ్బు విషయం అడుగుతుండటంతో కడతేర్చడానికి పథకం రచించాడు. తన స్నేహితుడు డబ్బులు తిరిగి ఇస్తున్నాడని నమ్మించి.. తండ్రిని నిర్మానుష ప్రదేశానికి తీసుకెళ్లి కత్తితో గొంతులో పొడిచి హత్య చేశాడు రవీందర్. శిక్ష పడుతుందనే భయంతో కట్టుకథ అల్లాడు. సోఫా కాలనిలో నివాసం ఉంటున్న తన బావ రమేష్ నాయక్‌కు ఫోన్ చేసి తన తండ్రి పొడుచుకొని చనిపోయాడని చెప్పాడు. అక్కడికి వెళ్లిన కుటుంబ సభ్యులకు అనుమానం రావడంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.



# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్

టీపీఎన్, ఖమ్మం : ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతినెలా ఈవీఎంల భద్రతా గదులను తనిఖీ చేస్తున్నామన్నారు కలెక్టర్ జితేష్ వి.పాటిల్. ఈ సందర్భంగా గురువారం ఆర్డీఓ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేశారు. అదే విధంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, గదిలో సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోడౌన్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. అనుమతి లేనిదే ఎవరిని లోపలికి పంపకూడదని అధికారులను, సెక్యూరిటీ గార్డ్‌లను ఆదేశించారు. ఈ తనిఖీలో ఎన్నికల సూపరిటెండెంట్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : గోపి

**టీపీఎన్, మేడ్చల్ :**

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలందరికి నాణ్యమైన విద్య అందుతుందని ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐక్లిన్ కంపెనీ) ఛైర్మన్ గోపి అన్నారు. గుండ్లపోచంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి సంబంధించి రూ.46 లక్షలతో పూర్తి చేసిన పనులను గురువారం ఐక్లిన్ కంపెనీ ఎండి హుకజిమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ ఛైర్మన్ కటామనేని గోపి మాట్లాడుతూ సమాజానికి తమ వంతుగా సహకరంగా అందించాలనే ఉద్దేశ్యం గుండ్లపోచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు గత 20 సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. బీజేపీ నాయకులు అమరం మోహన్ రెడ్డి సూచనలతో గుండ్లపోచంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కొన్ని సదుపాయాలు అవసరం ఉన్నాయని తెలుసుకున్నామన్నారు. ఐక్లిన్ కంపెనీ యాజమాన్యంతో చర్చించి సుమారు రూ.46 లక్షల నిధులతో పాఠశాలలో తరగతి గదులు, పాఠశాల ప్రాంగణంలో వేదిక, షెడ్ నిర్మాణం, భోజనశాల, సుందరమైన రంగులు లాంటి సదుపాయాలు కల్పించామని చెప్పారు.



# జాక్వార్ బాత్ అండ్ లైటింగ్ షోరూమ్ ప్రారంభం

**టీపీఎన్, కొండాపూర్ :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ పరిధిలోని హైటెన్షన్ లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జాక్వార్ బాత్ అండ్ లైటింగ్ షోరూమ్‌ను గురువారం ఉమ్మడి రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్, సూర్య ఇంటర్నేషనల్ అధినేత డాక్టర్ పెండ్యాల హరినాథ్ బాబు, అశోక్ బాత్ కాన్సెప్ట్ ఛైర్మన్ అశోక్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెండ్యాల హరినాథ్ బాబు మాట్లాడుతూ అశోక్ బాత్ కాన్సెప్ట్స్ 2008లో వ్యాపారం ప్రారంభించారని తెలిపారు. జాక్వార్ కంపెనీకి సంబంధించిన అన్ని ఉత్పత్తులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 64 సంవత్సరాల నుండి జాక్వార్ ఉత్పత్తులు దేశ వ్యాప్తంగా అందరికి చేరువయ్యాయని అన్నారు. జాక్వార్ అనేది మేడ్ ఇన్ ఇండియా కంపెనీ అని, అందుకే దేశ వ్యాప్తంగా తమకు మంచి పేరు వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. షవర్ ఎంక్లోజర్స్, బాత్ స్పెషల్, స్టీమ్ జనరేటర్స్, అన్ని ఇక్కడ వున్నాయని తెలిపారు. జాక్వార్ లైటింగ్స్ రూ.450 కోట్లతో కొత్త కంపెనీని కూడా ప్రారంభించిందన్నారు. ప్రతి ఇంటికి కావాల్సిన ఉత్పత్తులు జాక్వార్ కంపెనీలో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ అండ్ ఏపీ బ్రాంచ్ హెడ్ అభిజిత్ సింగ్ మాట్లాడుతూ అశోక్ బాత్ కాన్సెప్ట్ ఆధ్వర్యంలో అన్ని ప్రొడక్ట్స్ అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కస్టమర్స్ కోసం అన్ని రకాల బాత్ ఫిట్టింగ్స్ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో అశోక్ బాత్ కాన్సెప్ట్స్ యజమాని అశోక్ చౌదరి, జాక్వార్ రిటైల్ హెడ్ గిరీష్ కుమార్, జాక్వార్ మేనేజర్ శివ కుమార్, సన్ ఇంటర్నేషనల్ మేనేజర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.




# మేడ్చల్ నూతన తహశీల్దార్‌గా భూపాల్

**టీపీఎన్, మేడ్చల్ :**

మేడ్చల్ మండల నూతన తహశీల్దార్‌గా వి. భూపాల్‌ను నియమిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు భూపాల్. ఆయన ఇంతకు ముందు సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలం తహశీల్దార్‌గా విధులు నిర్వహించారు. భూపాల్ గతంలో బాచుపల్లి, కుత్బుల్లాపూర్, దుండిగల్ తహశీల్దార్, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయంలో పలు సెక్షన్లకు ఇన్‌ఛార్జ్‌గా పని చేశారు. ఎలక్షన్ విధులలో భాగంగా సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలంలో విధులు నిర్వహించారు.

# లక్ష్మాపూర్‌లో సీసీ కెమెరాల ప్రారంభం..!

**టీపీఎన్, లక్ష్మాపూర్ :**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్‌లోని శివాలయం వద్ద బుధవారం శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్ సీసీ కెమెరాలను ప్రారంభించారు. స్థానిక శివాలయం కమిటీ ఛైర్మన్ మర్యాల వీరేశం ఆధ్వర్యంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ.. గ్రామంలో పర్యవేక్షణ లోపం వలన పాడై పోయిన 30 సీసీ కెమెరాలను తమ సొంత నిధులతో బాగుచేయుంచు కోవటానికి గ్రామస్తులు ముందుకురావడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని అన్ని గ్రామాల ప్రజలు ఆచరిస్తే మనం అనుకున్న సామాజిక భద్రత సంకల్పం నెరవేరుతుందని, భవిష్యత్తులో జరిగే అన్ని కార్యక్రమాలను ఇదేవిధంగా గ్రామ పెద్దలు ముందుండి నడిపించాలని అన్నారు. అలాగే త్వరితగతిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని, త్వరలో జరుపుకునే బోనాల పండుగని సంతోషంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సోమిరెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, శివాలయం ఛైర్మన్ వీరేశం, మాజీ ఎంపీటీసీ నాగరాజు, నాయకులు బండి జగన్నాథం, సింగం క్రిష్ణ, క్యాతం మధు క్రిష్ణ, గోపి, నర్సింగ్ రావు, రాజు, సాయి శ్రీనివాస్ చారీ, షావుకారి, లక్ష్మణ్, పాండు, భాస్కర్, కావడి రవి, పూజారి నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# భారతదేశంలో పెరుగుతున్న క్యాన్సర్ భారం!

- **అవగాహన, ముందస్తు గుర్తింపు మరియు నివారణ ఎందుకు కీలకం**




క్యాన్సర్ భారతదేశంలో అత్యంత సవాలుగా మారుతున్న ప్రజారోగ్య సమస్యలలో ఒకటిగా ఉద్భవిస్తోంది. గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ (GLOBOCAN) అంచనాల ప్రకారం, 2025లో భారతదేశంలో సుమారు 15.7 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతాయని, ఇది 2020లో నమోదైన 13.9 లక్షల కేసుల నుండి గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది. ప్రస్తుత ధోరణులు కొనసాగితే, 2040 నాటికి ఈ సంఖ్య 20 లక్షలకు పైగా ఉండవచ్చు. ముఖ్యంగా, స్త్రీలలో క్యాన్సర్ మరణాలు పురుషుల కంటే వేగంగా పెరుగుతున్నాయి, ఇది లింగసున్నితమైన నివారణ మరియు సంరక్షణ వ్యూహాల అవసరాన్ని నొక్కి చెబుతోంది.

**భారతదేశంలో అత్యంత సాధారణ క్యాన్సర్లు**

**స్త్రీలలో క్యాన్సర్లు**

స్త్రీలలో రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్లు అత్యంత సాధారణం. రొమ్ము క్యాన్సర్ యొక్క వయస్సుప్రాచీన్య రేటు లక్షకు 26.6 కేసులుగా ఉంది, ఇది అత్యంత సాధారణ క్యాన్సర్‌గా నిలుస్తుంది. వయస్సు పెరగడం, ఊబకాయం, ఆలస్యంగా సంతానం, కుటుంబ చరిత్ర, మరియు BRCA1/2 వంటి జన్యు మార్పులు దీని ప్రమాద కారకాలు. స్వీయ రొమ్ము పరీక్షలు (BSE) మరియు క్లినికల్ రొమ్ము పరీక్షల ద్వారా ముందస్తు గుర్తింపు జీవన రక్షణగా ఉంటుంది. 40 ఏళ్లు పైబడిన మహిళలు ప్రతి సంవత్సరం మామోగ్రామ్‌లు చేయించుకోవాలని సిఫార్సు చేయబడింది.

గర్భాశయ క్యాన్సర్, ప్రధానంగా అధికప్రమాద HPV వైరస్ సంక్రమణ వల్ల సంభవిస్తుంది, ఇది సాధారణ పాప్ స్మియర్ లేదా HPV పరీక్షల ద్వారా నివారించదగినది. అసాధారణ రక్తస్రావం, పొత్తికడుపు నొప్పి, లేదా అసాధారణ ఉత్సర్గ వంటి హెచ్చరిక సంకేతాలను ఎప్పటికీ విస్మరించకూడదు. 9-14 సంవత్సరాల వయస్సులో HPV టీకా వేయించుకుంటే సుమారు 90% గర్భాశయ క్యాన్సర్లను నివారించవచ్చు — అయినప్పటికీ అవగాహన మరియు టీకా గ్రహణం ఇంకా తక్కువగా ఉన్నాయి.

**పురుషులలో క్యాన్సర్లు**

భారతీయ పురుషులలో ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణంగా ఉంది. ఇది పొగాకు వినియోగంతో గట్టిగా సంబంధం కలిగి ఉండి, వాయు కాలుష్యం, వృత్తిపరమైన కార్సినోజెన్‌లకు గురికావడం, మరియు కుటుంబ చరిత్ర వంటి అంశాలు దీనికి దోహదం చేస్తాయి. నిరంతర దగ్గు, ఛాతీ నొప్పి, మరియు వివరించలేని బరువు తగ్గడం వంటి లక్షణాలు వెంటనే వైద్య సహాయం అవసరమని సూచిస్తాయి.

ప్రోస్టేట్ క్యాన్సర్ కూడా ఆయుర్దాయం పెరగడంతో పెరుగుతున్న ఆందోళనకర విషయం. తొలి దశల్లో తరచుగా లక్షణాలు కనిపించక పోవచ్చు, కానీ తరువాత మూత్ర సంబంధిత సమస్యలు లేదా ఎముక నొప్పి వంటివి కనిపించవచ్చు. 50 ఏళ్లు పైబడిన పురుషులకు లేదా అధిక ప్రమాదంలో ఉన్నవారికి PSA రక్త పరీక్షలు మరియు డిజిటల్ రెక్టల్ ఎగ్జామ్‌లు (DRE) ఉపయోగకరమైన స్క్రీనింగ్ సాధనాలు.

**ప్రధాన ప్రమాద కారకాలు**

భారతదేశంలో సుమారు 40% క్యాన్సర్ కేసులు పొగాకు, సంక్రమణలు (HPV మరియు HBV వంటివి), ఊబకాయం, పేలవమైన ఆహారం, మరియు నిశ్చల జీవనశైలి వంటి మార్పు చేయదగిన ప్రమాద కారకాలతో సంబంధం కలిగి ఉన్నాయి. పొగాకు వినియోగం ఒక్కటే నోటి మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్లకు ప్రధాన భాగాన్ని కలిగి ఉంది, ముఖ్యంగా పురుషులలో. వాయు కాలుష్యం మరియు రసాయన కార్సినోజెన్‌ల వంటి పర్యావరణ గుర్తింపులు కూడా కేసుల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. HPV (గర్భాశయ క్యాన్సర్ కోసం) మరియు హెపటైటిస్ B (కాలేయ క్యాన్సర్ కోసం) వంటి సంక్రమణలు టీకాల ద్వారా నివారించదగినవి, అయినప్పటికీ టీకా కవరేజ్ ఇంకా అసమర్థంగా ఉంది.

**ముందుకు సాగే మార్గం**

చికిత్స సౌకర్యాలు విస్తరిస్తున్నప్పటికీ, నివారణ మరియు ముందస్తు గుర్తింపు అత్యంత ఖర్చుతో కూడుకున్న సాధనాలుగా మిగిలి ఉన్నాయి. ప్రజలలో అవగాహన పెంచడం, టీకా కవరేజ్‌ను మెరుగుపరచడం, మరియు ముఖ్యంగా గ్రామీణ మరియు సేవలు అందని ప్రాంతాల్లో స్క్రీనింగ్ కార్యక్రమాలను విస్తరించడం భారతదేశానికి అవసరం.ప్రభుత్వం యొక్క ప్రజారోగ్య మిషన్లలో క్యాన్సర్ స్క్రీనింగ్‌లను చేర్చడం, పొగాకు వినియోగదారుల కోసం దృశ్య నోటి తనిఖీలు, మరియు సాధారణ రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు సానుకూల చర్యలు. అయితే, సాధారణ ఆరోగ్య తనిఖీలను ప్రోత్సహించడం, కళంకాన్ని తొలగించడం, మరియు ముందస్తు గుర్తింపు కోసం శిక్షణ పొందిన ఆరోగ్య కార్యకర్తలలో పెట్టుబడి పెట్టడం కోసం మరిన్ని చర్యలు అవసరం.ఆరోగ్యవంతమైన భారతదేశం ఆసుపత్రులలో మాత్రమే కాకుండా, గృహాలు, పాఠశాలలు, మరియు కమ్యూనిటీ కేంద్రాలలో నిర్మించబడుతుంది—అక్కడ అవగాహన ముందస్తు చర్యకు దారితీస్తుంది, మరియు ముందస్తు చర్య జీవన రక్షణగా ఉంటుంది.




**డాక్టర్. కేఎస్ఎల్ శృతి,**
**ఎండీ, శృతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్**






# అంతరాలను తొలగించేది అంతరిక్ష జ్ఞానం!

అంతరిక్ష జ్ఞానం మానవుల మధ్య ఉన్న అంతరాలను తొలగిస్తుంది. శాస్త్ర సాంకేతిక జ్ఞానం మానవ సంబంధాలను పెంపొందించడానికి ఉపయోగపడాలి. 1984లో రాకేష్ శర్మ అంతరిక్ష యాత్ర చేసిన చాలా కాలం తర్వాత, శుభాన్సు శుక్ల అంతరిక్షంలో అడుగుపెట్టడం ఒక శుభ పరిణామం. ఇది దేశ ప్రగతిలో భాగంగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలనుకునే వారికి అంతరిక్షం ఒక అద్భుతమైన రంగం.

భారతీయ వైమానిక దళంలో ఐ.ఏ.ఎఫ్. గ్రూప్ కమాండర్ శుభాన్సు శుక్లకు అరుదైన అవకాశం లభించింది. భూ దిగంతాల మధ్య మానవ సంబంధాలను సమీపంగా చేయడానికి అంతరిక్ష జ్ఞానం కారణమవుతుంది. అంతరిక్ష జ్ఞానం అంతుచిక్కని రహస్యాలను కలిగి ఉంది. మానవుడు అంతరిక్ష పరిశోధన ప్రారంభంలో దైవిక జ్ఞానంపై నమ్మకం లేకపోయినప్పటికీ, అంతిమ పరిశోధన ముగింపులో దైవిక జ్ఞానాన్ని కలిగించేది అంతరిక్ష జ్ఞానం. అంతరిక్ష జ్ఞానం దేవుని చేతిపనిని ప్రచురిస్తోంది.



1984లో సోవియట్ సోయుజ్ టి11 ద్వారా రాకేష్ శర్మ తొలిసారిగా అంతరిక్ష యాత్ర చేశారు. 2015లో చెన్నైలో రాకేష్ శర్మను కలిసే భాగ్యం నాకు లభించింది. ఆలోచనలు ఆకాశం అంత ఎత్తుగా ఉండాలి, కానీ మన నడవడిక నేలమీద ఉండాలి. ఇది మన రోజువారీ జీవితంలో ప్రతిఫలించాలి. భూగోళం ఒక ప్రపంచం, ఈ ప్రపంచంలో అనేక దేశాలున్నాయి. భూమిపై దేశాల మధ్య ఉన్న విభేదాలు, సమస్యలు, నియంతృత్వ పరిపాలనా విధానాలు యుద్ధాలకు దారితీసి, మానవ మనుగడకు ప్రమాదకరంగా మారతాయి. అంతరిక్షంలో దేశాల మధ్య సహకారం మరియు సమన్వయానికి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐ.ఎస్.ఎస్.) ఒక ప్రతీక. శుభాన్సు శుక్లతో పాటు అమెరికా, పోలాండ్, హంగేరీలకు చెందిన ముగ్గురు వ్యోమగాములు ఉన్నారు. భూమిపై దేశాలు వేరు, భాషలు వేరు, ఆహారపు అలవాట్లు వేరు, వస్త్రధారణ వేరు, అనేక విషయాలలో విభేదాలు ఉండవచ్చు. కానీ మనుషుల మధ్య సామరస్యత మరియు అనుబంధం కలిగి ఉండటం, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఒక ఉదాహరణగా చూపిస్తుంది. మానవ సంబంధాల బంధాన్ని బలోపేతం చేయడం కోసం స్నేహపూర్వక అనుబంధం ఉండాలి, అణుబాంబు బంధం మానవ వినాశనానికి దారితీస్తుంది.

1984లో రాకేష్ శర్మ సోవియట్ సోయుజ్ టి 11 మిషన్‌లో అంతర్జాతీయ బృందంతో కలిసి సెల్యూట్ టి7 అంతరిక్ష కేంద్రానికి చేరుకొని 7 రోజులు గడిపారు. ఈ మిషన్‌కు సోవియట్ వ్యోమగామి యూరీ మాలిషెవ్ పైలట్‌గా వ్యవహరించారు. నేటి యువతలో తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవం కనుమరుగవుతున్న రోజుల్లో, శుభాన్సు శుక్ల అంతరిక్షంలో అడుగుపెట్టిన సమయంలో తన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. తన జీవిత భాగస్వామి అయిన భార్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతరిక్షంలో మొదటిసారిగా అడుగుపెట్టిన యూరీ గగారిన్ కూడా తన కుటుంబ సభ్యులకు, భార్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శుభాన్సు శుక్ల మానవ సహిత అంతరిక్ష కార్యక్రమంలో "మనమంతా కలిసి కట్టుగా సాగిపోదాం" అనే సందేశాన్ని యువతకు అందించారు. ఒక పనిలో అందరూ ఐక్యతగా, భాగస్వాములుగా పనిచేయాలని, అంతరిక్ష జ్ఞానం, ఆసక్తి, ఉత్సాహం, మరియు పరిశోధనల పట్ల యువత మక్కువ పెంచుకోవాలని శుక్ల సందేశం. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు అమ్మాయి దంగేటి జహ్నవి నాసాలో అంతరిక్ష యానం కోసం శిక్షణ తీసుకున్నారు. 2029లో అంతరిక్షంలోకి వెళ్లడానికి అర్హత సంపాదించారు. ఇది మన దేశానికి, ముఖ్యంగా తెలుగు ప్రజలకు గర్వకారణం. ఇటీవల జహ్నవిని మా ఇంటికి ఆహ్వానించాము. ఆమె మా ఆహ్వానాన్ని స్వీకరించి వచ్చారు. ఆమెను మొమెంటో, శాలువాతో సత్కరించి, ఆమె అభివృద్ధి అనేక యువతీ యువకులకు ప్రోత్సాహంగా ఉండాలని కోరుకున్నాము.

లక్నోలోని సిటీ మాంటిస్సోరి స్కూల్లో సామాన్య విద్యార్థిగా ఉన్నప్పుడు, ఒక మిత్రుడు నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్.డి.ఏ.) దరఖాస్తు ఇవ్వడంతో శుక్ల, తన 16వ ఏట ఎన్.డి.ఏ.కు దరఖాస్తు చేసుకొని, 2006 జూన్ 17న ఎంపికయ్యారు. శిక్షణ సమయంలో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పొందారు. అంతరిక్ష రంగంలో భారతదేశానికి విశిష్టత ఉంది. మన దేశం ప్రపంచ దేశాలలో సామరస్యత మరియు శాంతి కాంక్షిగా నిలుస్తుంది. రాకేష్ శర్మ 1984లో రష్యా నేల నుంచి నింగిలోకి, శుభాన్సు శుక్ల 2025లో అమెరికా నేల నుంచి నింగిలోకి, మరియు 2027లో మాతృభూమి భారతదేశ నేల నుంచి గగన్యాన్ మిషన్ ద్వారా నింగిలోకి వెళ్లడానికి ఇస్రో కృషి చేస్తోంది.



**జీ శాంతమూర్తి**
**చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా**
**వ్యవస్థాపకులు, కార్యదర్శి**



# చైనా కొత్త బ్లాక్ అవుట్ బాంబ్

- విద్యుత్‌ను నాశనం చేయగలిగే ఆయుధం



టీపీఎన్ : చైనా రక్షణ రంగంలో దూసుకుపోతుంది. అగ్రరాజ్యంకు సవాల్ విసురుతోంది. ఇటీవల ఇరాన్ పై అమెరికా ప్రయోగించిన శక్తివంతమైన బాంబులను మించి అత్యంత ప్రమాదకరమైన మిస్సైల్ ను రెడీ చేస్తోంది. దానిపేరే బ్లాకౌట్ బాంబ్ అని నామకరణం చేసింది. ఇది ఎంత ప్రమాదకరమైనదంటే..ఒక నగరంలో విద్యుత్ సరఫరాను మొత్తం నాశనం చేయగలదు.

చైనా ఇటీవల ఒక కొత్త ప్రమాదకరమైన ఆయుధాన్ని ఆవిష్కరించింది. దీనిని 'బ్లాకౌట్ బాంబు' అని పిలుస్తారు. ఈ ఆయుధం శత్రు దేశాల విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ బాంబును చైనా వీడియో ద్వారా ప్రపంచానికి తెలియజేసింది.

**బ్లాక్ అవుట్ బాంబు అంటే ఏమిటి?**

బ్లాక్‌అవుట్ బాంబును గ్రాఫైట్ బాంబు అని కూడా పిలుస్తారు. ఇది ప్రాణాంతకం కాని ఆయుధం. ఇది పేలుడు జరగకుండానే శత్రువు యొక్క విద్యుత్ వ్యవస్థను నిలిపివేయగలదు. ఈ బాంబు అధికవోల్టేజ్ విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు , సబ్‌స్టేషన్‌లను లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ బాంబు ప్రత్యేకంగా కార్బన్ ఫిలమెంట్‌లను ఉపయోగిస్తుంది. ఇవి విద్యుత్ వ్యవస్థలో షార్ట్‌సర్క్యూట్‌కు కారణమవుతాయి. మొత్తం ప్రాంతం యొక్క విద్యుత్ సరఫరాను నిలిపివేస్తాయి.ఈ బాంబు 10,000 చదరపు మీటర్ల (సుమారు 2.5 ఎకరాలు) విస్తీర్ణంలో విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేస్తుంది. ఇది భవనాలకు లేదా ప్రజలకు నేరుగా హాని కలిగించదు. కానీ విద్యుత్ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటుంది కాబట్టి దీనిని 'సాఫ్ట్ బాంబ్' అని కూడా పిలుస్తారు.

**ఈ బాంబు ఎలా పనిచేస్తుంది?**

బ్లాకౌట్ బాంబు భూమి నుండి ప్రయోగించే క్షిపణిలా పనిచేస్తుంది. భూమిపైన వాహనం నుండి ప్రయోగిస్తారు. క్షిపణి గాల్లో ఎగిరి దాని లక్ష్యాన్ని చేరుకుంటుంది. ఈ క్షిపణి తన లక్ష్యాన్ని చేరుకున్నప్పుడు 90 చిన్న సిలిండర్ లాంటి సబ్‌మ్యూనిషన్‌లను విడుదల చేస్తుంది. ఈ సిలిండర్లు నేలపై పడే ముందు గాలిలోనే పగిలిపోతాయి. అవి వేలాది సూక్ష్మ కార్బన్ తంతువులను విడుదల చేస్తాయి. ఈ దారాలను ప్రత్యేక రసాయన ప్రక్రియ ద్వారా తయారు చేస్తారు.

**షార్ట్ సర్క్యూట్**

ఈ కార్బన్ థ్రెడ్‌లు అధికవోల్టేజ్ విద్యుత్ లైన్లు , పరికరాలపై పడటం వలన షార్ట్ సర్క్యూట్ ఏర్పడుతుంది. దీని వలన విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ఆగిపోతుంది. ఈ బాంబు పరిధి 290 కిలోమీటర్లు మాత్రమే. దీని వార్‌హెడ్ బరువు 490 కిలోగ్రాములు. ఇది సైనిక సబ్‌స్టేషన్లు , ఇతర ముఖ్యమైన విద్యుత్ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడానికి అనువైనదిగా చేస్తుంది.

**ఈ ఆయుధం యొక్క ప్రాముఖ్యత**

ఈ బ్లాక్‌అవుట్ బాంబు ఆధునిక యుద్ధ వ్యూహాన్ని మార్చగలదు. నేటి యుద్ధంలో విద్యుత్ , కమ్యూనికేషన్ వ్యవస్థలు చాలా ముఖ్యమైనవి. ఒక దేశం యొక్క విద్యుత్ సరఫరా ఆగిపోతే, దాని సైనిక కార్యకలాపాలు, కమ్యూనికేషన్ , కమాండ్ వ్యవస్థ పూర్తిగా ప్రభావితమవుతాయి. ఈ బాంబును ఉపయోగించడం ద్వారా ఎటువంటి పెద్ద పేలుడు లేకుండా శత్రువు సైన్యాన్ని బలహీనపరచవచ్చు. చైనా ఆయుధం తైవాన్, అమెరికా, ఇతర ప్రత్యర్థి దేశాలకు పెద్ద ముప్పుగా పరిగణించబడుతోంది. ముఖ్యంగా తైవాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తత మధ్య ఈ బాంబును తైవాన్ విద్యుత్ సరఫరాను లక్ష్యంగా చేసుకోవడానికి ఉపయోగించవచ్చనే భయం ఉంది.

**ఈ టెక్నాలజీ కొత్తదా?**

చైనా దీనిని కొత్త ఆయుధం అని పిలుస్తున్నప్పటికీ, గ్రాఫైట్ బాంబుల సాంకేతికత ఇప్పటికే ఉంది. అమెరికా 1991లో గల్ఫ్ యుద్ధంలో ఇరాక్‌లో అమెరికా BLU114/B గ్రాఫైట్ బాంబును ఉపయోగించింది. దీని వలన ఇరాక్ విద్యుత్ సరఫరాలో 85% నిలిచిపోయింది. 1999లో యుగోస్లేవియాపై నాటో దాడిలో కూడా దీనిని ఉపయోగించారు.

దక్షిణ కొరియా : 2017లో ఉత్తర కొరియాపై గ్రాఫైట్ బాంబును అభివృద్ధి చేసినట్లు దక్షిణ కొరియా తెలిపింది. సోషల్ మీడియాలో కొంతమంది ఈ టెక్నాలజీ కొత్తది కాదని అంటున్నారు. చాలా దేశాలు ఇప్పటికే అలాంటి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. అయినప్పటికీ ఈ ఆయుధం చాలా ప్రభావవంతంగా.. ఖచ్చితమైనదిగా ఉన్నందున చైనా వాదన ఆందోళన కలిగించే విషయం.

**ప్రపంచ దేశాల అభిప్రాయాలు.**

చైనా ఈ కొత్త ఆయుధాన్ని ప్రకటించిన తర్వాత, సోషల్ మీడియాలో భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి.కొంతమంది దీనిని ఆధునిక యుద్ధం వైపు ఒక పెద్ద అడుగుగా భావిస్తున్నారు, మరికొందరు దీనిని ప్రమాదకరమైనదిగా.. భయానకమైనదిగా పిలుస్తున్నారు. సాంకేతిక ,సైనిక రంగంలో చైనా వేగంగా అభివృద్ధి చెందుతోందని కొందరు నమ్ముతారు.

# ఇజ్రాయెల్‌తో అమెరికా ఆయుధ ఒప్పందం

- పవర్ ఫుల్ వెపన్ ఎందుకిస్తోంది?
- రూ.4300 కోట్ల విలువైన ఆయుధ ఒప్పందం

ఇజ్రాయెల్ కు అమెరికా అన్ని విధాలా అండగా నిలుస్తోంది. పశ్చిమాసియాలో తన పట్టును నిలుపుకునేందుకు ట్రంప్ తెగ ఆరాట పడుతున్నారు. అందుకు ఇజ్రాయెల్ సహకారంతో రెచ్చిపోతున్నాడు. మిత్రదేశానికి శత్రువుల బెడత ఎక్కువ కావడంతో దాన్ని నుంచి రక్షించుకునేందుకు అత్యాధునిక ఆయుధాలు సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు. అందుకే నెతన్యాహుతో బిగ్ ఆయుధ డీల్ కుదిరింది. 510 మిలియన్ల ఆయుధ ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్‌కు JDAM కిట్‌లను సరఫరా చేయడానికి అమెరికా ఆమోదం తెలిపింది. JDAM సాధారణ బాంబులను GPSగైడెడ్ స్మార్ట్ బాంబులుగా మారుస్తుంది, ఇవి ఖచ్చితమైన దాడులను నిర్వహిస్తాయి. ఈ ఒప్పందం ఇజ్రాయెల్ సైనిక బలాన్ని పెంచుతుంది. కానీ గాజాలో మానవ హక్కుల ఆందోళనలను కూడా లేవనెత్తుతోంది. ఇది మధ్య ప్రాచ్యంలో అధికార సమతుల్యతను ప్రభావితం చేస్తుంది.

ఇజ్రాయెల్‌తో 510 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 4300 కోట్లు) విలువైన ఆయుధ ఒప్పందానికి అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో జాయింట్ డైరెక్ట్ అటాక్ మ్యూనిషన్ (JDAM) కిట్‌లు కూడా ఉన్నాయి. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు... ఇజ్రాయెల్ సైనిక అవసరాల మధ్య ఈ ఒప్పందం చాలా ప్రాధాన్యం సంతరించుకుంది.

**JDAM ఆయుధం అంటే ఏమిటి?**

జాయింట్ డైరెక్ట్ అటాక్ మ్యూనిషన్ (JDAM) అనేది ఒక మార్గదర్శక కిట్. ఇది సాధారణ బాంబులను లక్ష్యాలను ఖచ్చితంగా ఛేదించే స్మార్ట్ బాంబులుగా మారుస్తుంది. ఈ సాంకేతికతను అమెరికా బోయింగ్ కంపెనీ అభివృద్ధి చేసింది. ఇది ఆయుధ ప్రపంచంలో విప్లవాత్మకంగా పరిగణించబడుతుంది.

**JDAM ఎలా పని చేస్తుంది?**

JDAM కిట్ ప్రామాణిక బాంబులపై (500 పౌండ్ల MK82 లేదా 2000పౌండ్ల BLU109 వంటివి) అమర్చబడి ఉంటుంది. ఇది GPS , ఇనర్షియల్ నావిగేషన్ సిస్టమ్ (INS)లను కలిగి ఉంటుంది, ఇది బాంబును లక్ష్యానికి ఖచ్చితంగా మార్గనిర్దేశం చేస్తుంది. వాతావరణ పరిస్థితులు లేదా దూరంతో సంబంధం లేకుండా బాంబు లక్ష్యాన్ని ఖచ్చితంగా ఛేదించడానికి ఈ కిట్ వీలు కల్పిస్తుంది. ఇది 510 మీటర్ల ఖచ్చితత్వంతో లక్ష్యాన్ని నాశనం చేయగలదు ఖర్చుతో కూడుకున్నది: JDAM కిట్లు ఖరీదైన క్షిపణి వ్యవస్థల కంటే చౌకైనవి. కానీ అంతే ప్రభావవంతంగా ఉంటాయి. ఒక కిట్ ధర దాదాపు $20,000 నుండి $30,000 (రూ. 17 లక్షల నుండి రూ. 25 లక్షలు). దీనిని యుద్ధ విమానాల నుండి (F 15, F16 వంటివి) ప్రయోగిస్తారు. దీని వలన ఈ బాంబులు బంకర్లను, సైనిక స్థావరాలను లేదా ఇతర ముఖ్యమైన లక్ష్యాలను నాశనం చేయడానికి అనుకూలంగా ఉంటాయి.

**ఇజ్రాయెల్ సైనిక బలం పెరుగుదల**

JDAM కిట్‌లు ఇజ్రాయెల్ వైమానిక దళం మరింత బలోపేతంగా మారుతుంది. ఈ కిట్‌లు హమాస్, హిజ్బుల్లా లేదా ఇతర ప్రాంతీయ ముప్పులపై అయినా, ఖచ్చితమైన న దాడులను ప్రారంభించే సామర్థ్యాన్ని ఇజ్రాయెల్ సొంతం చేసుకుంది. ఇవి బ్రహ్మోస్ కంటే ప్రాణాంతకం, 9200 KMPH వేగం, 8000 కి.మీ పరిధి... రాడార్లను కూడా ఢీకొడుతుంది. భారతదేశం K6 క్షిపణిని పరీక్షించబోతోంది.

**అమెరికా-ఇజ్రాయెల్ సంబంధాలు**

అమెరికా ఇజ్రాయెల్‌కు అతిపెద్ద ఆయుధ సరఫరాదారు. 20192023 మధ్య దాని ఆయుధాలలో 69% సరఫరా చేస్తుంది. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఇజ్రాయెల్ తన పొరుగువారి కంటే సైనిక సాంకేతికతలో ముందంజలో ఉండాలనేది అమెరికా విధానం.

**మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు**

ఇజ్రాయెల్ గాజా, లెబనాన్ , సిరియాలో హమాస్, హిజ్బుల్లా ఇతర గ్రూపులపై సైనిక కార్యకలాపాలను నిర్వహిస్తోంది. అక్టోబర్ 7, 2023న హమాస్ దాడి తర్వాత ఇజ్రాయెల్ US నుండి $17.9 బిలియన్లకు పైగా సైనిక సహాయాన్ని పొందింది. ఇరాన్ దాని మద్దతు ఉన్న గ్రూపులతో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, ఈ ఒప్పందం ఇజ్రాయెల్‌కు మరింత శక్తిని ఇస్తుంది. కానీ ప్రాంతీయ యుద్ధం జరిగే అవకాశాన్ని కూడా పెంచుతుంది.

# జిన్ పింగ్ శకం ముగిసినట్టేనా..?

- రెండు వారాల నుంచి అదృశ్యం
- అసలు చైనాలో ఏం జరుగుతోంది?
- అధికార మార్పు ఖాయమేనా?

ప్రస్తుత రోజుల్లో ప్రపంచం నిప్పులు చెరుగుతున్న జ్యోతిలా ఉంది. దానిలో ఏదో ఒకటి నిరంతరం మండుతూనే ఉంటుంది. కొన్ని దేశాలు పోరాటంలో బిజీగా ఉన్నాయి. మరికొన్ని వీటన్నిటి నుంచి తప్పించుకోవడానికి సైనిక బలాన్ని పెంచుకుంటున్నాయి. కానీ వీటన్నిటి మధ్య సూపర్ పవర్‌గా ఎదగడానికి దగ్గరగా ఉన్నట్లు కనిపిస్తున్న చైనా మౌనంగా ఉంది. ముఖ్యంగా డ్రాగన్ దేశం అధ్యక్షుడు జి జిన్‌పింగ్ దాదాపు రెండు వారాల నుంచి కనిపించడం లేదు. చైనాలో అధికారం మారుతుందా అనే సంకేతాలు కనిపిస్తున్నాయి. బీజింగ్ లో రాజకీయాలు హీటెక్కుతున్నాయి. చైనా ప్రెసిడెంట్ జీ జిన్ పింగ్ (72) అదృశ్యం కలకలం రేపుతోంది. మే 21 నుంచి జూన్ 5 వరకు ఆయన ప్రజలకు కనిపించలేదు. దీంతో ఎన్నో ప్రశ్నలు..మరెన్నో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ పరిణామం చైనా కమ్యూనిస్టు పార్టీలో నాయకత్వ మార్పు సంకేతంగా కనిపిస్తోంది. 2013 ప్రారంభంలో చైనా కమ్యూనిస్ట్ పార్టీ పగ్గాలు చేపట్టినప్పటి నుండి జిన్‌పింగ్ నిరంతరం చర్చల్లో ఉన్నారు. కొన్నిసార్లు ఆయన తన అధికారాన్ని నిలబెట్టుకునేందుకు పొరుగు గిల్లిగజ్జాలు పెట్టుకున్నారు. సమస్యలను డైవర్ట్ చేయడంలో జిన్ పింగ్ దిట్ట. పాలిటిక్స్ ను అవపోసన పట్టారు. ప్రపంచంలోనే చైనాను సూపర్ పవర్ గా మారుస్తామని చెప్పినా దేశాధినేత కనిపించకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దశాబ్ద కాలం తర్వాత తొలిసారిగా జిన్‌పింగ్ అదృశ్యమయ్యారు. మధ్యలో కొన్ని సార్లు వచ్చారు .కానీ ఏ బహిరంగ కార్యక్రమంలోనూ ఆయన కనిపించలేదు. ఈనెల 6, 7 తేదీల్లో బ్రెజిల్‌లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి కూడా ఆయన గైర్హాజరు అవుతారని భావిస్తున్నారు. జిన్ పింగ్ అధికారంలోకి వచ్చాక బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు హాజరుకాకపోవడం ఇదే తొలిసారి అవుతుంది. మే నెల చివరి నుంచి జిన్‌పింగ్ ఉనికి పూర్తిగా కనుమరుగైంది. ఆయన ఏ కవాతుకు హాజరు కావడం లేదు. ఆయన ఎలాంటి ప్రసంగం చేయడం లేదు. ప్రభుత్వ మీడియాలో కూడా కనిపించడం లేదు. జిన్‌పింగ్ కనిపించకపోవడం అసాధారణమైనది ఏమీ లేదని ఉన్నత నిఘా అధికారులు చెబుతున్నారు. చైనాలో రాజకీయాలు ఎప్పుడు ఎలా మారతాయో తెలియదు. అక్కడ పెద్ద నాయకులను పక్కన పెట్టే చరిత్ర ఉంది. పత్రాలపై పేర్లు ఉండవచ్చు, కానీ అధికారం రహస్యంగా వేరే చోటికి వెళుతుంది.

**మధ్యలో ఒక చిన్న ప్రదర్శన కనిపించింది**

జిన్ పింగ్ జూన్‌లో రెండు వారాలు అదృశ్యమయారు. తర్వాత బెలారస్ అధ్యక్షుడితో కనిపించారు. కానీ ఈ సమావేశం చాలా తక్కువ సమయం మాత్రమే. ఆ సమయంలో జిన్‌పింగ్ అలసిపోయి అనారోగ్యంతో ఉన్నట్లు కనిపించారని, ఆయన దృష్టి మరెక్కడో ఉన్నట్లు బెలారస్ మీడియా స్వయంగా అంగీకరించింది. కొంతకాలం క్రితం చైనా మీడియాలో ఆయన బిరుదును తొలగించి, ఆయనను నేరుగా పేరుతో సంబోధించారు. ఈ తప్పును తరువాత సరిదిద్దినప్పటికీ అనుమానం తలెత్తింది. ఎక్కడో ఏదో తప్పు జరిగిందని ప్రజలు గమనించడం ప్రారంభించారు.

**అధికార బదిలీ ఎక్కడ జరుగుతోంది?**

అధికారం జి జిన్‌పింగ్ చేతిలో ఉన్నప్పటికీ, నిర్ణయాలు తీసుకునే అధికారం వేరే చోటికి వెళుతుందనే బలమైన ఊహాగానాలు ఉన్నాయి. సెంట్రల్ మిలిటరీ కమిషన్ మొదటి వైస్ చైర్మన్ జనరల్ జాంగ్ యూక్సియా పేరు ఒకటి తెరపైకి వస్తుంది. ఆయన మద్దతుదారులు జి జిన్‌పింగ్ కంటే తక్కువ కఠినంగా ఉంటారని నమ్ముతారు. గతంలో జి జిన్‌పింగ్ తన ఆలోచనలను పాఠశాలకళాశాల పుస్తకాలలో చేర్చారని, తద్వారా పిల్లలలో కూడా అదే భావజాలాన్ని నాటారని ఆరోపించారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా మరో పేరు ప్రచారంలో ఉంది. మాజీ టెక్నోక్రాట్ అయిన వాంగ్ యాంగ్‌ను కూడా జి జిన్‌పింగ్ స్థానంలో ముందుకు తీసుకురావచ్చని వార్తలు వస్తున్నాయి. ఇటీవలే యాంగ్‌ను కమ్యూనిస్ట్ పార్టీ అధిపతిగా నియమించినట్లు సమాచారం. ఈ యువ నాయకుడు చైనాలో సంస్కరణలు తీసుకువస్తారనే నమ్ముతున్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో అమెరికాను ఢీకొట్టే సమర్థవంతమైన నాయకుడు చైనాకు చాలా అవసరం.

**ఎప్పుడైనా అధ్యక్షుడు అకస్మాత్తుగా అదృశ్యమయ్యారా?**

అవును. చాలా సార్లు పెద్ద నాయకులు అకస్మాత్తుగా కనిపించడం మానేస్తారు. ఇందులో ఒక పేరు హు జింటావో, ఆయన జి జిన్‌పింగ్ కంటే ముందు అధ్యక్షుడు. 2022 సంవత్సరంలో, కమ్యూనిస్ట్ పార్టీ 20వ వేడుకలు జరుపుకుంటున్నప్పుడు, హును అకస్మాత్తుగా అందరి ముందు హాలు నుండి బయటకు తీసుకెళ్లారు. జిన్‌పింగ్ పక్కన కూర్చున్నాడు. కానీ అతను అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ఇదంతా సీసీ కెమెరాల్లో రికార్డైంది. మాజీ అధ్యక్షుడిని తీసుకెళ్లేటప్పుడు ఆయన ఆరోగ్యం క్షీణించిందని తప్ప మరే వివరణ ఇవ్వలేదు.

గత రెండు మూడు సంవత్సరాలలో రక్షణ మంత్రి, విదేశాంగ మంత్రి , సైనిక అధికారులు కూడా బీజింగ్‌లో అదృశ్యమయ్యారు. తరువాత వారిపై అవినీతి లేదా ద్రోహం ఆరోపణలు ఉన్నాయని ప్రజలను నమ్మించారు. కానీ పార్టీ ఎటువంటి బహిరంగ దర్యాప్తు లేదా విచారణ జరిపినట్టు చూపించలేదు. చైనాలో ప్రతిదీ రహస్యంగా కొనసాగింది.

అలీబాబా కంపెనీ వ్యవస్థాపకుడు జాక్ మా కూడా ప్రభుత్వాన్ని విమర్శించిన తర్వాత కొంతకాలం కనిపించకుండా పోయాడు. చాలా నెలల తర్వాత తిరిగి వచ్చినప్పుడు.. అతను ఎక్కువగా మౌనంగా ఉండేవాడు. చైనాలో, పెద్ద నాయకులను లేదా అధికారులను నిశ్శబ్దంగా పక్కన పెట్టవచ్చు. ప్రజల ఆమోదంతో సంబంధం ఉండదు.

**అధ్యక్షుడు ఎలా ఎన్నికవుతారు?**

అధ్యక్షుడు రెండు పర్యాయాలకు మించి పదవిలో ఉండకూడదనే నియమం ఉండేది. కానీ కోవిడ్ రాకముందు, జిన్‌పింగ్ దానిని మార్చారు. రాజ్యాంగంలో వచ్చిన మార్పు నుంచి ఆయన జీవితాంతం పాలించాలని కోరుకున్నారని స్పష్టమైంది. రష్యాలో వ్లాదిమిర్ పుతిన్ కూడా రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా శాశ్వత పదవి కోసం నిబంధన చేసినట్లే. ఇక్కడ ఏమైనప్పటికీ అధ్యక్షుడి ఎన్నికలో ప్రజలు నేరుగా పాల్గొన్నారు.



## నేరాలు చేస్తే అమెరికా పౌరులను బహిష్కరిస్తాం..!

అమెరికా అధ్యక్షుడు రెండోసారి అధ్యక్షుడైన తర్వాత దూకుడు పెంచారు. సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంటూ పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. తప్పు చేసిన వారి తాట తీస్తున్నారు. దీంతో ట్రంప్ కు ఎదురుచెప్పే ధైర్యమే ఎవరూ చేయలేకపోతున్నారు. నేరాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. తప్పు చేస్తే ఎవరిని వదిలిపెట్టేది లేదని వార్నింగ్స్ ఇస్తున్నారు. తీవ్రమైన నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను కూడా దేశం నుంచి బహిష్కరిస్తామని సంచలన వ్యాఖ్యలు చేస్తారు. అయితే ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.



## హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష..!

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ఆమెను దోషిగా తేల్చిన బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (ఐసీటీ), ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దాదాపు ఏడాది క్రితం దేశంలో తీవ్ర నిరసనల మధ్య ఆమె ప్రభుత్వం కూలిపోయి, దేశం విడిచి వెళ్లిన తర్వాత ఒక కేసులో ఆమెకు శిక్ష పడటం ఇదే తొలిసారి. జస్టిస్ ఎండీ గోలాం మొర్తజా మొజుందర్ నేతృత్వంలోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 1కు చెందిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో సంబంధం ఉన్న గైబంధా ప్రాంతానికి చెందిన షకీల్ ఆకంద్ బుల్బుల్‌కు కూడా రెండు నెలల జైలు శిక్ష విధించినట్లు ట్రైబ్యునల్ స్పష్టం చేసింది.



## చైనా కొత్త అధ్యక్షుడిగా వాంగ్ యాంగ్?

చైనాలో జీ జిన్ పింగ్ శకం ముగిసినట్టు తెలుస్తోంది. ఆయన దాదాపు 15 రోజుల ప్రజలకు మీడియాకు కనిపించడం లేదు. పాలనా పగ్గాలు ఎవరు చేపడతారనే విషయంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి జనరల్ జాంగ్ యూక్సియా చేతిలో ప్రస్తుత దేశ పాలనా పగ్గాలు ఉన్నట్టు సమాచారం. చైనాలో కీలక ఆర్థిక, సైనిక రంగాలపై జిన్ పింగ్ ప్రభావం సన్నగిల్లుతోంది. ఆయన నాయకత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. మరోవైపు ఆర్థిక రంగం ఒడుదొడుకులు ఎదుర్కొంటోంది. నిరుద్యోగం బాగా ప్రబలుతోంది. రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. అందుకే జిన్ పింగ్ రాజకీయ వారసుడిగా వాంగ్ యాంగ్ పేరు తెరపైకి తెస్తున్నారు.



## నేనే సీఎం.. ఎవరికీ అనుమానాలొద్దు : సిద్ధరామయ్య

కర్నాటక సీఎం మార్పుపై విపక్షాలు చేస్తున్న ప్రచారంపై క్లారిటీ ఇచ్చారు సీఎం సిద్ధరామయ్య. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా తానే కొనసాగుతానని చెప్పారు. అందులో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని తెలిపారు. దానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాకు ఇంకేం ఆప్షన్ ఉంది చెప్పండి.. ఆయనకు మద్దతుగా నిలవడం తప్ప అంటూ సమాధానం ఇచ్చారు. నన్ను సీఎంగా చేయాలని ఎవరినీ కొరలేదని.. తనకు మద్దతుగా వ్యాఖ్యలు చేయమని ఎవరినీ పురామాయించలేదని చెప్పారు. అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం అంటూ బదులిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. సిద్ధరామయ్య సీఎంగా, డీకే శివకుమార్ ఉపముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. అప్పట్లో ఇద్దరూ రెండున్నరేళ్లు చొప్పున ముఖ్యమంత్రి పదవిని పంచుకుంటారని ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆ ప్రచారాన్ని తోసిపుచ్చారు.




# మళ్లీ రేంజుబౌండ్లోనే ముగిసిన సూచీలు



మూర్తి నాయుడు పాదం
నిఫ్ట్ మాస్టర్
స్టాక్ మార్కెట్ అనలిస్ట్
+91 988 555 9709

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం మోస్తరు నష్టాల్లో ముగిశాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ కొనసాగించడం, సూచీలను పరుగులు పెట్టించే పరిణామాలేమీ లేకపోవడం, భారత్‌అమెరికా ట్రేడ్ డీల్‌పై సందిగ్ధం నెలకొనడమే ఇందుకు కారణాలు. మార్కెట్లో కన్సాలిడేషన్ కొనసాగుతోంది. ఆటో, ఫార్మా షేర్లు రాణించాయి. మెటల్, రియాల్టీ షేర్లు పతనమయ్యాయి. మొత్తంగా నిఫ్టీ 48, సెన్సెక్స్ 170 పాయింట్ల మేర పతనమయ్యాయి. నిఫ్టీ బుధవారం రేంజులోనే కొనసాగించింది. 25,200 స్థాయికి దిగువకు రానంత వరకు మార్కెట్ బుల్లిష్‌గానే ఉన్నట్టే.క్రితం సెషన్లో 83,409 వద్ద ముగిసిన బీఎస్ఈ సెన్సెక్స్ గురువారం 83,540 వద్ద మొదలైంది. 83,186 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. 83,850వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని అందుకుంది. చివరికి 170 పాయింట్ల పతనంతో 83,239 వద్ద ముగిసింది. 25,505 వద్ద ఓపెనైన ఎన్ఎస్ఈ నిఫ్టీ 25,384 వద్ద కనిష్ఠ, 25,587 వద్ద గరిష్ఠ స్థాయుల్ని అందుకుంది. మొత్తంగా 48 పాయింట్లు ఎరుపెక్కి 25,405 వద్ద క్లోజైంది. నిఫ్టీ బ్యాంకు 207 పాయింట్లు తగ్గి 56,791 వద్ద స్థిరపడింది. నిఫ్టీ50లో 21 కంపెనీలు లాభపడగా 29 నష్టపోయాయి. డాక్టర్ రెడ్డీస్, అపోలో హాస్పిటల్స్, హీరోమోటో, ఓఎన్జీసీ, మారుతీ టాప్ గెయినర్స్. ఎస్బీఐ లైఫ్, కొటక్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, గ్రాసిమ్ అత్యధికంగా నష్టపోయాయి. నేడు మీడియా, హెల్త్‌కేర్, కన్జూమర్ డ్యురబుల్స్, ఆటో, ఫార్మా, చమురు, ఫైనాన్స్, ఎఫ్ఎంసీజీ సూచీలు ఎగిశాయి. పీఎస్‌యూ బ్యాంకు, మెటల్, రియాల్టి సూచీలు ఎరుపెక్కాయి. ఎన్ఎస్ఈలో నేడు మార్కెట్ బ్రెడ్త్ బయ్యర్లు, సెల్లర్లకు సమానంగా ఉంది. మొత్తం 3025 స్టాక్స్ ట్రేడవ్వగా 1450 లాభపడ్డాయి. 1472 నష్టపోయాయి. 52వారాల గరిష్ఠాన్ని 69 షేర్లు, 52వారాల కనిష్ఠాన్ని 44 షేర్లు తాకాయి. అప్పర్ సర్క్యూటును 98, లోయర్ సర్క్యూటును 52 చేరాయి.డాలరుతో పోలిస్తే రూపాయి 39 పైసలు బలపడి 85.32 వద్ద స్థిరపడింది. ఎన్బీసీసీ ఇండియా రూ.65.73 కోట్ల విలువైన ఆర్డర్ సంపాదించింది. స్టాక్ బ్రోకర్‌గా వ్యవహరించేందుకు వన్ మొబీ క్విక్ సిస్టమ్స్ విభాగం సెబీ రిజిస్ట్రేషన్ పొందింది. రూ.5549 టార్గెట్ ధరతో అవెన్యూ సూపర్ మార్ట్‌స్‌కు సీఎల్ఎస్ఏ ఔట్ పర్ఫామ్ రేటింగ్ ఇచ్చింది. ముఖ్యమంత్రి సౌర కృషి వాహిని యోజన కింద వారీ రిన్యూవబుల్స్‌కు ఓ కాంట్రాక్టు దొరికింది. రూ.100 టార్గెట్ ధరతో జీఎమ్మార్ ఎయిర్ పోర్టుకు జెఫ్రీస్ బయ్ రేటింగ్ కొనసాగించింది. రూ.115 టార్గెట్ ధరతో సెయిల్‌కు సిటీ సెల్ రేటింగ్ ఇచ్చింది. పీఎన్‌బీకి రూ.101తో సెల్ రేటింగ్ కొనసాగించడం గమనార్హం. రెండో రోజు మధ్యాహ్నానికి క్రిజాక్ ఐపీవోకు 1.5 రెట్ల స్పందన లభించింది. క్యూఐపీ, ప్రిఫరెన్షియల్ లేదా ప్రైవేటు ప్లేస్మెంటు ద్వారా రూ.10వేల మిలియన్లను సమీకరించేందుకు పీఎన్ గాడ్గిల్ జువెలర్స్ బోర్డు ఆమోదం తెలిపింది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో 24లక్షల షేర్లు చేతులు మారాయి. ఇండియన్ బ్యాంకు క్యూ1 డిపాజిట్లు 9.3%, రుణాలు 11.3% మేర ఎగిశాయి. వారం రోజుల్లోపు భారత్, అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ కుదరొచ్చని సమాచారం.

# వారంతంలో మినీ డీల్‌కు భారత్, అమెరికా సై..!

టీపీఎన్ కరస్పాండెంట్ |



భారత్, అమెరికా మధ్య ఈ వారాంతంలో మినీ ట్రేడ్ డీల్ జరగొచ్చని సమాచారం. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ పెట్టిన జులై 9 టారిఫ్స్ గడువుకు ముందే రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఇది కీలకం కానుంది. భారీ వాణిజ్య ఒప్పందంలో దీనిని మొదటి దశగా భావిస్తున్నారు. 2030 నాటికి రెండు దేశాల మధ్య $500 బిలియన్ల ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని సాధించడానికిది మార్గం సుగమం చేస్తుంది.

**ఎడతెగని చర్చలు**

భారత వాణిజ్య శాఖ స్పెషల్ సెక్రటరీ రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని భారత బృందం జూన్ 26 నుంచి వాషింగ్టన్‌లో అమెరికా అధికారులతో తీవ్ర చర్చలు జరుపుతోంది. రెండు రోజులు జరగాల్సిన ఈ సమావేశాలు ఇప్పుడు ఆరు రోజులకు చేరుకున్నాయి. జులై 9 నాటికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన 26% ప్రతీకార సుంకాలు తిరిగి అమలులోకి రాకముందే మినీ డీల్‌ను ఖరారు చేయడమే ఈ బృందం లక్ష్యంగా పెట్టుకుంది. నిజానికి ఈ సుంకాలు ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే.

**భారత్ లక్ష్యాలు ఇవే**

ఈ మినీ ట్రేడ్ డీల్ పరస్పర సుంకాల తగ్గింపు లేదా తొలగింపుపై దృష్టి సారిస్తుంది. భారత్ లేబర్, సెంట్రలైజుడు ఎగుమతులపై సుంకాల తగ్గింపును కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, లెదర్ ఉత్పత్తులు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, ఆయిల్ సీడ్స్, ద్రాక్ష, అరటిపండ్లు ఉన్నాయి. ఈ రంగాలు మన దేశంలో గణనీయమైన ఉపాధిని సృష్టిస్తాయి. రెండు పక్షాలకు విజయం దక్కాలంటే తగ్గింపులు కీలకం అవుతాయి.

**అమెరికా కోరేదేంటంటే**

మరోవైపు అమెరికా తన వ్యవసాయ, డైరీ ఉత్పత్తులను భారత మార్కెట్‌లో ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఇందులో జన్యుపరంగా సవరించిన మొక్కజొన్న, సోయాబీన్స్, బియ్యం, గోధుమలు, ఆపిల్స్, ట్రీ నట్స్, వైన్, పెట్రోకెమికల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్నాయి. మోదీ సర్కారు మాత్రం వ్యవసాయ, డైరీ రంగాల్లో విదేశీ కంపెనీల ప్రవేశాన్ని ఇష్టపడటం లేదు. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం. భారత్ గతంలో ఎలాంటి ఫ్రీ ట్రేడ్ ఒప్పందంలోనూ డైరీ రంగాన్ని ఓపెన్ చేయలేదు. ఇదే సంప్రదాయాన్ని కొనసాగించాలని భావిస్తోంది.

**ట్రంప్ యొక్క ధీమా**

భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఆశాభాంతో ఉన్నారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో బుధవారం మాట్లాడారు. "మేము భారత్‌తో మెరుగైన ఒప్పందం కుదుర్చుకుంటామని భావిస్తున్నాను. అది సాధారణ వాణిజ్య ఒప్పందాల కన్నా భిన్నంగా ఉంటుంది. ఇది మేం పోటీ పడేందుకు అనుమతించే ఒప్పందం" అని ఆయన అన్నారు.

**ఎదురయ్యే సవాళ్లు**

ఈ ఒప్పందం సాంకేతికంగా సాధ్యమే అయినప్పటికీ అమలుకు సమయం చాలా తక్కువగా ఉంది. భారత సాధారణ వ్యవసాయ సుంకం 39% అంటే అమెరికా 5%తో పోలిస్తే చాలా ఎక్కువ. ఈ సుంకాల వ్యత్యాసం చర్చలను సంక్లిష్టం చేస్తోంది. తమ రైతులు, వ్యవసాయ రంగ ప్రయోజనాలను కాపాడేందుకు భారత్ దృఢ వైఖరిని కొనసాగిస్తోంది. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (GTRI) ప్రకారం వాణిజ్య ఒప్పందం లేకపోతే భారత ఎగుమతులపై అమెరికా సుంకాలు 10% నుంచి 27% వరకు పెరగవచ్చు.

# అపాచీ వచ్చేస్తోంది..ఇక పాక్ కు వణుకే



ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత సైన్యం పశ్చిమ ప్రాంతంలో తన పోరాట సామర్థ్యాలను పెంచుకోవడంపై నిరంతరం దృష్టి సారిస్తోంది. శత్రువులకు సింహస్వప్నంగా పేరుగాంచిన అపాచీ హెలికాప్టర్లు త్వరలో భారత అమ్ముల పొదిలో చేరనున్నాయి. ఈ నెలలో అమెరికా నుంచి మన దేశానికి మొదటి అపాచీ హెలికాప్టర్లు రావొచ్చని భావిస్తున్నారు. ఈ హెలికాప్టర్ల కోసం భారతదేశం 15 నెలలుగా ఎదురుచూస్తోంది. కానీ చివరకు వాటి డెలివరీ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. వీటిని పశ్చిమ సరిహద్దులో మోహరించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్టు సమాచారం.అమెరికా నుంచి భారతదేశం మొత్తం ఆరు అపాచీ AH64E హెలికాప్టర్లను పొందనుంది. మొదటి మూడు గత ఏడాది మేజూన్ నెలల్లో డెలివరీ కావాల్సి ఉంది. అయితే అమెరికా అలా చేయలేదు. సాంకేతిక , సరఫరా సమస్యలను అమెరికా వివరించిందని రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. కానీ ఇప్పుడు ఈ నెలలో మొదటి కన్సైన్మెంట్‌లో భారతదేశం మూడు హెలికాప్టర్లను పొందుతుందని, మిగిలిన మూడు ఈ ఏడాది చివరి నాటికి లభిస్తాయని భావిస్తున్నారు.

2020లో అమెరికా, భారతదేశం $600 మిలియన్లకు ఆరు అపాచీ AH64E దాడి హెలికాప్టర్ల కోసం ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం మేజూన్ 2024 నాటికి అమెరికా ఆరు హెలికాప్టర్లను పంపిణీ చేయాల్సి ఉంది. అయితే, గడువును మొదట డిసెంబర్ 2024 వరకు పొడిగించారు. ఇప్పుడు మొదటి హెలికాప్టర్లు జులైలో డెలివరీ చేయబడుతుందని భావిస్తున్నారు. అపాచీ హెలికాప్టర్ అమెరికా తయారు చేసిన అధునాతన హెలికాప్టర్. ఇది ప్రపంచంలోనే అత్యంత భీకరమైన దాడి చేయగలదు. దీనిని బోయింగ్ అనే కంపెనీ తయారు చేసింది. దీని వేగం గంటకు 280 కి.మీ.. ఇది 480 కి.మీ. దూరం వరకు శత్రువులను లక్ష్యంగా చేసుకోగలదు. ప్రత్యేకత ఏమిటంటే దీనికి నైట్ విజన్.. థర్మల్ సెన్సార్లు ఉన్నాయి, వీటి సహాయంతో ప్రతికూల వాతావరణంలో.. రాత్రి సమయంలో శత్రువులపై సమర్థవంతంగా దాడి చేస్తుంది. పాకిస్తాన్ ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతంలో ఈ హెలికాప్టర్ చాలా కీలక భూమిక పోషించనుంది.



# ఇళ్ల అమ్మకాల్లో హైదరాబాద్, చెన్నై అదుర్స్

దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లో ఇళ్ల అమ్మకాలు 2025 ప్రథమార్థంలో క్షీణించాయని నైట్ ఫ్రాంక్ ఇండియా తాజా నివేదిక పేర్కొంది. దక్షిణాది నగరాలైన హైదరాబాద్, చెన్నై మాత్రమే అమ్మకాలలో వృద్ధిని నమోదు చేశాయని వెల్లడించింది. 'ఇండియా రియల్ ఎస్టేట్: ఆఫీస్, రెసిడెన్షియల్ మార్కెట్ - జనవరి నుంచి జూన్ 2025 (H1 2025)' పేరుతో నివేదికను విడుదల చేసింది. దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లోని రెసిడెన్షియల్ మార్కెట్ పనితీరును అందులో హైలైట్ చేసింది.

**కీలక అంశాలు**

విక్రయాలు: ఎనిమిది ప్రధాన నగరాల్లో మొత్తం 170,201 గృహ యూనిట్లు అమ్ముడయ్యాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 2% తగ్గుదల. కొత్త లాంచ్‌లు సైతం 2% తగ్గి 179,740 యూనిట్లకు చేరుకున్నాయి.

ముంబయి: 47,035 యూనిట్ల అమ్మకాలతో ముంబయి అతిపెద్ద రెసిడెన్షియల్ మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరంతో పోలిస్తే ఎలాంటి మార్పు లేదు. కొత్త లాంచ్‌లు మాత్రం 3% తగ్గి 45,451 యూనిట్లకు చేరుకున్నాయి.

ఎన్‌సీఆర్ ఢిల్లీ: ఇక్కడ అమ్మకాలు 8% తగ్గి 26,795 యూనిట్లకు, కొత్త లాంచ్‌లు 17% తగ్గి 25,233 యూనిట్లకు చేరుకున్నాయి.

బెంగళూరు: అమ్మకాలు 3% తగ్గి 26,599 యూనిట్లకు చేరగా, కొత్త లాంచ్‌లు 31% పెరిగి 33,498 యూనిట్లకు చేరుకున్నాయి.

పుణె: ఇక్కడ విక్రయాలు 1% తగ్గి 24,329 యూనిట్లకు, కొత్త లాంచ్‌లు 5% తగ్గి 26,559 యూనిట్లకు చేరుకున్నాయి.

హైదరాబాద్: ఇళ్ల అమ్మకాలు 3% పెరిగి 19,048 యూనిట్లకు చేరుకున్నాయి. అయితే కొత్త లాంచ్‌లు 6% తగ్గి 20,962 యూనిట్లకు చేరుకున్నాయి.

చెన్నై: అమ్మకాలు 12% పెరిగి 8,935 యూనిట్లకు, కొత్త లాంచ్‌లు 9% పెరిగి 9,621 యూనిట్లకు చేరుకున్నాయి.

అహ్మదాబాద్: విక్రయాలు 9,370 యూనిట్ల వద్ద స్థిరంగా ఉన్నాయి. కొత్త లాంచ్‌లు 5% పెరిగి 10,734 యూనిట్లకు చేరుకున్నాయి.

కోల్‌కతా: అమ్మకాలు 11% తగ్గి 8,090 యూనిట్లకు, కొత్త లాంచ్‌లు 29% తగ్గి 7,682 యూనిట్లకు చేరుకున్నాయి.

**ధరల వారీగా వృద్ధిరేటు**

నివేదిక ప్రకారం రూ. 1 కోటి పైన ధరలతో ఉన్న గృహాల అమ్మకాలు 17% పెరిగాయి. రూ. 25 కోట్ల ధరల పరిధిలో అమ్మకాలు 29% వృద్ధి చెందాయి. క్వార్టర్స్‌టు సెల్ రేషియో 5.8 క్వార్టర్స్ వద్ద స్థిరంగా ఉంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు

80శాతం ప్రజలు పేదరికంలోనే



ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు ఉన్నా అక్కడి ప్రజలు మాత్రం 80శాతానికిపైగా పేదరికంలోనే మగ్గుతున్నారు. ఎక్కడ ఏ దేశంలో యుద్ధం జరిగినా ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపిస్తోంది. చమురుపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలు చాలా ఉన్నాయి. అతి ముఖ్యమైన సహజ వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ ..ఆయా దేశాల ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది.ప్రపంచంలోని అనేక ఆర్థిక వ్యవస్థలు చమురు ఆధారంగా నడుస్తున్నాయి, ఇది ప్రపంచంలోని అతి ముఖ్యమైన సహజ వనరులలో ఒకటి. పెట్రోల్, డీజిల్ నుండి విమాన ఇంధనం వరకు వ్యాపారం ముడి చమురు ద్వారా జరుగుతుంది. దాని ధరలలో హెచ్చుతగ్గులు కూడా అనేక దేశాలలో ద్రవ్యోల్బణాన్ని పెంచడంలో లేదా తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే పెద్ద చమురు నిల్వలు ఉన్న దేశాలలో అక్కడ ఏదైనా ఉద్రిక్తత పరిస్థితి తలెత్తితే, అనేక దేశాలలో ఆందోళన పెరుగుతుంది. ఇటీవల ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య జరిగిన యుద్ధం సమయంలో ప్రపంచం దీనిని గ్రహించింది. కానీ అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశాలు కూడా బలమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నాయని దీని అర్థం కాదు. ఎందుకంటే ఈ విషయంలో ముందంజలో ఉన్న దేశం యొక్క ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది.

**అతిపెద్ద చమురు నిల్వలు**

సౌదీ అరేబియా, ఇరాక్, రష్యా ముడి చమురు గురించి పెద్ద వాదనలు చేస్తున్నప్పటికీ, గరిష్ట చమురు నిల్వల పరంగా అవి నంబర్ 1 దేశం కాదు. వరల్డ్‌మీటర్‌లో అందుబాటులో ఉన్న డేటాను పరిశీలిస్తే ఈ విషయంలో వెనిజులా పేరు మొదటి స్థానంలో ఉంది. వెనిజులాలో 303,008 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు సంపన్నంగా ఉన్నప్పటికీ, ఈ దేశం ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అక్కడ 80 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలు పేదరికంలో జీవించాల్సి వస్తుంది. ఈ దేశం ప్రపంచంలో అత్యధిక ద్రవ్యోల్బణ రేటు కలిగిన టాప్ 5 దేశాల జాబితాలో చేరింది.

**వెనిజులా తర్వాత ఈ దేశాల పేర్లు**

అత్యధిక చమురు నిల్వలు కలిగిన టాప్ 5 దేశాల్లో సౌదీ అరేబియా ఒకటి. ఇది 267,230 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వను కలిగి ఉంది. 2023 డేటా ప్రకారం అయితే ఇది చాలా గొప్ప ఆర్థిక వ్యవస్థ .. చమురు ఉత్పత్తిలో ముందుండటంతో పాటు, పర్యాటకం, సాంకేతికతతో సహా ఇతర రంగాల్లో ముందుంది. ఇరాన్ మూడో స్థానంలో ఉంది. దాని చమురు నిల్వ (ఇరాన్ ఆయిల్ రిజర్వ్) 208,600 మిలియన్ బ్యారెళ్లు ఇక ఇరాక్ నాల్గవ స్థానంలో ఉంది. దాని చమురు నిల్వలు 145,019 మిలియన్ బ్యారెళ్లతో ఉన్నాయి. అత్యధిక చమురు నిల్వలు కలిగిన ఐదో దేశం యుఏఈ 113,000 మిలియన్ బ్యారెళ్లతో ఉంది. కెనడా, కువైట్ , లిబియా వంటి దేశాలు కూడా టాప్ 10 జాబితాలో ఉన్నాయి.

**రష్యా-అమెరికా మధ్య చాలా చమురు ఉంది.**

ఇరాన్, ఇరాక్ వంటి దేశాల మొత్తం ఆర్థిక వ్యవస్థ ముడి చమురుపై ఆధారపడి ఉంది. అయితే బలమైన ఆర్థిక వ్యవస్థతో పాటు భారీ చమురు నిల్వలు కలిగిన అనేక దేశాలు ఉన్నాయి. ఈ జాబితాలో అమెరికా, రష్యా , చైనా ఉన్నాయి. రష్యాలో 80000 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వ ఉంది. ఇది భారతదేశంతో సహా ఇతర దేశాలకు ముడి చమురును సరఫరా చేస్తుంది. అమెరికాలో 47,730 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉండగా. చైనా దగ్గర 27,889 మిలియన్ బ్యారెళ్ల నిల్వలు ఉన్నాయి.

**భారతదేశ ముడి చమురు దిగుమతి**

ప్రపంచంలోనే ముడి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో అమెరికా, చైనా 1 , 2 స్థానాల్లో ఉన్నాయి. అధిక వినియోగం కారణంగా చమురు సంపన్న దేశాల నుండి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నాయి. భారతదేశం మూడవ అతిపెద్ద దిగుమతిదారు. చమురు అవసరంలో 80 శాతం దిగుమతి చేసుకుంటుంది. దానిలో 40 శాతం ఇరాన్ నియంత్రణలో ఉన్న హార్ముజ్ జలసంధి ద్వారా మాత్రమే వస్తుంది. అయితే మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా, భారతదేశం ఒక పెద్ద అడుగు వేసి రష్యా , అమెరికా నుండి చమురు దిగుమతులను పెంచింది

గ్లోబల్ ట్రేడ్ అనలిస్ట్ కంపెనీ కెప్లర్ ఇటీవల విడుదల చేసిన డేటా ప్రకారం జూన్‌లో భారతదేశం సాంప్రదాయ మధ్యప్రాచ్య సరఫరాదారుల కంటే రష్యాయుఎస్ నుండి ఎక్కువ చమురును దిగుమతి చేసుకుంది. భారత శుద్ధి కర్మాగారాలు జూన్‌లో రోజుకు 22.2 మిలియన్ బ్యారెళ్ల రష్యన్ ముడి చమురును దిగుమతి చేసుకున్నాయి. ఇది 2 సంవత్సరాల గరిష్ట స్థాయి . ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈ , కువైట్ నుండి వచ్చే చమురు పరిమాణం కంటే ఎక్కువ.




# శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీ సెన్సేషన్

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్ట్ కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ సెన్సేషన్ ను క్రియేట్ చేశారు. ఇంగ్లండ్ తో ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియాను తిరుగులేని స్థానంలో నిలిపాడు. ఫస్ట్ టెస్ట్‌లో సెంచరీ చేసిన గిల్ ప్రస్తుతం ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న టెస్ట్‌లోనూ తన క్లాస్ పర్ఫార్మెన్స్ ను ప్రజంట్ చేస్తున్నారు. ఎంతో ఓర్పు, సంయమనంతో చూడ చక్కని ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. మొదటి రోజే సెంచరీ సాధించాడు. ఈ రోజు డబుల్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ క్రమంలో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అసలు సిసలైన టెస్ట్ ఇన్నింగ్స్ ఆడిన గిల్ 323 బంతుల్లో 26 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 222 పరుగులతో ఆడుతున్నాడు. టెస్ట్‌ల్లో డబుల్ సెంచరీ సాధించడం గిల్‌కు ఇదే తొలిసారి. ఈ క్రమంలో గిల్ ఓ అరుదైన రికార్డు సాధించాడు. ఇంగ్లండ్‌లో డబుల్ సెంచరీ సాధించిన తొలి భారత కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. గిల్ కంటే ముందు 1990లో అజారుద్దీన్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో 179 పరుగులు చేశాడు. ఇప్పటివరకు ఇదే ఇంగ్లండ్‌లో టీమిండియా కెప్టెన్ సాధించిన అత్యధిక స్కోరు. ఆ రికార్డును తాజాగా గిల్ బ్రేక్ చేశాడు. గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో టీమిండియా రెండో టెస్ట్‌లో తిరుగులేని స్థానంలో నిలిచింది. ప్రస్తుతం డ్రింక్స్ బ్రేక్ సమయానికి టీమిండియా 125 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 496 పరుగులతో ఆడుతోంది. గిల్ డబుల్ సెంచరీకి తోడు రవీంద్ర జడేజ, యశస్వి జైస్వాల్ కీలక పరుగులు చేశారు. ప్రస్తుతం గిల్‌కు తోడుగా వాషింగ్టన్ సుందర్ క్రీజులో ఉన్నాడు. ఈ రోజు వీలైనన్ని ఎక్కువ పరుగులు చేసి ఇంగ్లండ్ మీద ఒత్తిడి పెంచడానికి టీమిండియా ప్రయత్నాలు చేస్తోంది. కాగా గిల్ డబుల్ సెంచరీని ఇండియా సెలెబ్రేట్ చేసుకుంటుంది.

# భారత్ అకౌంట్ లో ఐదో పతకం.. వివరాలు

వరల్డ్ బాక్సింగ్ కప్‌లో భారత్ టీమ్ అదరగొడుతోంది. ఇప్పటికే మూడు పతకాలు ఖారారు కాగా గురువారం నాడు మరో ఇద్దరు బాక్సర్లు దేశం గర్వపడేలా చేశారు. పురుషుల 70 కిలోల విభాగంలో హితేశ్ గులియా, మహిళల 54 కిలోల కేటగిరీలో సాక్షి సెమీఫైనల్‌కు దూసుకెళ్లి మెడల్ కన్ఫార్మ్ చేశారు. కజకిస్థాన్‌లోని అస్తానా వేదికగా జరుగుతున్న ఈ మెగా టోర్నీలో.. ఈ ఏడాది ఆరంభంలో బ్రెజిల్ గడ్డపై స్వర్ణం సాధించిన హితేశ్ ధాటికి స్థానిక బాక్సర్ అల్మాజ్ ఒరొజ్‌బెకొవ్ చిత్తయ్యాడు. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో భారత బాక్సర్ 50తో అల్మాజ్‌ను మట్టికరిపించి పసిడి పోరుకు మరింత చేరువయ్యాడు. ఇక సాక్షి తన పంచ్ పవర్ చూపిస్తూ బ్రెజిల్ బాక్సర్ తతియనా రెజీనా జీసస్ చగాస్‌ను ఓడించింది. ప్రత్యర్థి నుంచి కనీస ప్రతిఘటన లేకపోవడంతో ఏకపక్ష పోరులో సాక్షి విజేతగా నిలిచింది. వేదిక ఏదైనా తమకు తిరుగులేదని చాటుతున్నారు భారత బాక్సర్లు. హితేశ్, సాక్షిలు ప్రత్యర్థులను చిత్తు చేసి ఫైనల్‌కు అడుగు దూరంలో నిలిచారు. బుధవారం జరిగిన బౌట్స్‌లో మీనాక్షి 48 కిలోలు విభాగంలో, పూజా రాణి 80 కిలోలు, సంజూ 60 కిలోల విభాగంలో సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. మిగతా వాళ్లలో అనామిక 51 కిలోలు, క్వార్టర్ ఫైనల్ ఫైట్‌కోసం కాచుకొని ఉంది. దాంతో, ఈసారి మరిన్ని పతకాలు భారత్ ఖాతాలో చేరడం ఖాయం. అదే జరిగితే.. టోర్నీకి ఇండియా టీమ్ ఘనంగా వీడ్కోలు పలకనుంది.





# ఫైనల్ నిర్ణయం బీసీసీఐదే : బీసీబీ ప్రెసిడెంట్

ఇండియన్ టీమ్ కు ఆతిథ్యం ఇచ్చేందుకు తామెప్పుడూ సిద్ధంగానే ఉంటామని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు అనిముల్ ఇస్లాం తెలిపారు. షెడ్యూల్ ప్రకారం.. ఆగస్ట్‌లో బంగ్లాదేశ్, భారత్ టీమ్స్ మధ్య మూడు వన్డేలు, మూడు టీ20లు జరగాలి. అయితే, ఇరు దేశాల మధ్య పరిస్థితుల నేపథ్యంలో బంగ్లా పర్యటనకు టీమిండియా వెళ్లడంపై డౌట్ క్రియేట్ అయ్యింది. భారత ప్రభుత్వం అనుమతి ఇస్తుందో లేదో తెలియని పరిస్థితి. అయితే, ఆగస్ట్‌లో భారత జట్టు తమ దేశానికి రాలేకపోయినా.. భవిష్యత్తులో తప్పకుండా ఆతిథ్యం ఇస్తామని అనిముల్ కామెంట్ చేశారు. బీసీసీఐతో మా చర్చలు ఎప్పుడూ సానుకూలంగానే ఉంటాయి. వచ్చే నెలలో టీమ్‌ఇండియా మా దగ్గర పర్యటించలేకపోతే.. సిరీస్‌ను ఎలా నిర్వహించాలనే దానిపై చర్చించుకుంటాం. ఇప్పుడు కుదరకపోతే మరోసారి ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటాం. భారత ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ వస్తేనే బీసీసీఐ తుది నిర్ణయం తీసుకొనేందుకు వీలవుతుంది అని అన్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు టెస్టుల ఆగస్ట్ 5 వరకు ఈ సిరీస్ ఆడుతోంది. ఇది ముగిసిన తర్వాత.. బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాలి. మా దేశంలో అంపైరింగ్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి చర్యలు చేపట్టాం. అందుకోసం మాజీ ఎలైట్ ఐసీసీ అంపైర్ సైమన్ టౌఫెల్‌తో ఒప్పందం చేసుకోనున్నాం. మూడేళ్ల కాలవ్యవధితో కాంట్రాక్ట్ చేసుకొనే చర్యలు ఫైనల్ స్టేజ్ కు చేరుకున్నాయి. మా అంపైర్లను మరింత ఉన్నతంగా మార్చేందుకు సైమన్ టీమ్‌తో వర్క్ చేయనున్నాం అని అనిముల్ ఇస్లాం తెలిపారు. ప్రజంట్ ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# “రవీంద్ర జడేజాదే ఆ రెస్పాన్సిబిలిటీ”

ఇంగ్లాండ్ తో ఫస్ట్ టెస్టులో టాప్ ఆర్డర్ బ్యాటర్లు ఐదు సెంచరీలు చేసినా ఓటమి పాలైంది. దానికి కారణం.. లోయర్ ఆర్డర్ నుంచి కనీస భాగస్వామ్యం లేకపోవడమే. ఇప్పుడు ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులోనూ భారత్ తొలిరోజే 300+ స్కోరు చేసింది. ఇప్పటికే ఐదు వికెట్లను కోల్పోయింది. ప్రస్తుతం కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సెంచరీతో కొనసాగుతుండగా.. అతడికి తోడుగా రవీంద్ర జడేజా క్రీజ్‌లో ఉన్నాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 99 పరుగులు యాడ్ చేశారు. రెండో రోజూ కనీసం రెండు సెషన్లపాటు ఆడితేనే భారత స్కోరు 500+ మార్క్‌ను తాకేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. ఈక్రమంలో మరోసారి లోయర్ ఆర్డర్ అత్యంత కీలకం కానుంది. లోయర్ ఆర్డర్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకుతీసుకెళ్లే బాధ్యతను రవీంద్ర జడేజా తీసుకోవాలని భారత మాజీ పేసర్ వరుణ్ ఆరోన్ సూచించాడు. జడేజా బాడీలాంగ్వేజ్ చాలా బాగుంది. ఫస్ట్ బాల్ నుంచే స్ట్రైకింగ్ రొటేట్ చేయడానికి చూశాడు. ఇదిలాగే కొనసాగించాలి. క్రీజ్‌లో పాతుకుపోయేందుకు ప్రయత్నించాలి. బంతిని ఉతికేద్దామని కాకుండా.. ఇన్నింగ్స్‌ను మరింత ముందుకు తీసుకెళ్లాలి. లోయర్ ఆర్డర్‌తో కలిసి విలువైన పరుగులను జోడించే బాధ్యతను అతడే తీసుకోవాలి. అప్పుడే తొలి టెస్టు పొరపాట్లు రిపీట్ కాకుండా ఉంటాయి అని వరుణ్ కామెంట్ చేశారు. ప్రజంట్ భారత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో గిల్, జడేజా కాకుండా.. వాషింగ్టన్ సుందర్ మాత్రమే కాస్త బ్యాటింగ్ చేయగలడు. ఆ తర్వాత ఆకాశ్‌దీప్ ఉన్నాడు. కొంతలోకొంత ఆకాశ్ బ్యాట్ నుంచి పరుగులు వస్తాయని ఆశించొచ్చు. మిగిలిన సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ కాసేపు క్రీజ్‌లో ఉండటమూ కష్టమేనంటూ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. కొంతమంది నెటిజన్లు ఈ కామెంట్స్ కి పాజిటివ్‌గా రెస్పాన్స్ ఇస్తున్నారు.






# లండన్ లో చిల్ అవుతున్న అనుష్క శర్మ, విరాట్ కోహ్లీ

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శర్మ, టీమిండియా క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీ లండన్ వీధుల్లో ప్రశాంతంగా నడుస్తూ చిల్ అవుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ జంట తమ ఇద్దరు పిల్లలు, వామిక, అకాయ్‌లతో కలిసి లండన్‌లో ఉంటున్న విషయం తెలిసిందే. గత ఏడాది కాలంగా విరాట్, అనుష్క ఎక్కువ సమయం లండన్‌లోనే గడుపుతున్నారు. తమ పిల్లలకు మీడియా హడావిడి లేకుండా సాధారణ జీవితాన్ని అందించడానికి వారు లండన్‌కు షిఫ్ట్ అయినట్లు తెలుస్తుంది. అయితే లండన్‌లో ఈ జంట సరదాగా వీధుల్లో చక్కర్లు కొట్టింది. తాజాగా వైరల్ అవుతున్న వీడియోలలో అనుష్క, విరాట్ చేతులు పట్టుకుని లండన్ వీధుల్లో నడుస్తూ కనిపించారు. మరో వీడియోలో, వారు ఒక బేకరీ బయట కూర్చుని ఒకరికొకరు తోడుగా సమయం గడుపుతూ కనిపించారు. ఈ ఫోటోలు, వీడియోలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇక రీసెంట్ గా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ ప్రస్తుతం విరామం తీసుకుని తన కుటుంబంతో సమయం గడుపుతున్నారు. ప్రజంట్ వీరికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి.






# ట్రెండింగ్ లోకి రామాయణ ఫస్ట్ గ్లింప్స్

ప్రస్తుతం వరల్డ్ వైడ్ గా భారీ అంచనాలు క్రియేట్ చేసిన సినిమా రామాయణ. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా కనిపించనున్నారు. ఇక కన్నడ స్టార్ యశ్ ఇందులో రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలలోని ఎంతోమంది స్టార్స్ రామాయణ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను టూ పార్ట్స్ కి తెరకెక్కించనున్నామని ఇదివరకే మేకర్స్ అనౌన్స్ చేశారు. ఫస్ట్ పార్ట్ ని వచ్చే ఏడాది దీపావళికి విడుదల చేయగా.. 2027 దీపావళికి రెండో భాగాన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ జరుగుతుంది. అయితే ఈ మూవీ సెట్స్ నుంచి లీక్ అయిన ఫోటోస్ మూవీపై మరింత ఆసక్తిని కలిగించాయి. ఇక తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా విడుదలైన వీడియోలో వీఎఫ్ఎక్స్, బీజీఎమ్ అట్రాక్టివ్ గా ఉన్నాయి. కాలం ఉనికిలో ఉన్నప్పటి నుంచి త్రిమూర్తులు ముల్లోకాలను పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు, విష్ణువు.. రక్షించే దేవుడు, శివుడు.. అంతం చేయగలిగే దేవుడు.. కానీ వారి సృష్టి మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురుతిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5000 సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలచే ఆరాధించబడుతున్నది. ఇది ఒక అమరమైన ఇతిహాస గాథ.. రాముడు vs రావణుడు, రావణుడు.. శక్తి, ప్రతీకారం. రాముడు.. ధర్మం, త్యాగం. రణబీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా, సాయి పల్లవి సీతగా, రవి దుబే.. లక్ష్మణుడిగా, సన్నీ డియోల్.. హనుమంతుడిగా, సంగీతం హన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్. రచయితా శ్రీధర్ రాఘవన్, దర్శకత్వం నితేశ్ తివారీ అంటూ వీడియోతో క్యారెక్టర్స్ కి ఇంట్రడక్షన్ ఇచ్చారు. ఇక లేటెస్ట్ గా విడుదలైన గ్లింప్స్ ఆద్యంతం సినిమాపై అంచనాలు పెంచేసింది. ఇక రాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా యష్ లుక్స్ అదిరిపోయాయి. ఈ సినిమాని వచ్చే ఏడాది దీపావళి కానుకగా రిలీజ్ చేయనున్నారు. ఇక ఈ గ్లింప్స్ ఇండియా వైడ్ గా ట్రెండింగ్ లోకి వచ్చేసింది.

# విఘ్నేష్ తో నయనతార విడాకులు.. క్లారిటీ?

లేడీ సూపర్ స్టార్ నయనతార కెరీర్ పరంగా బ్యాక్ టు బ్యాక్ బిగ్ ప్రాజెక్ట్స్ లో వర్క్ చేస్తూ పీక్ స్టేజ్ లో ఉన్నారు. ఆమె తన కెరీర్ లో ఎంతో గొప్ప స్థాయికి చేరుకున్నారనే సంగతి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. కెరీర్ పరంగా ఎంత గొప్ప స్థాయిలో ఉన్నప్పటికీ నయనతార మాత్రం ఎప్పుడూ ఏదొక వివాదంలో చిక్కుకుంటూనే ఉంటారు. గత మూడేళ్ల కిందట విఘ్నేష్ శివన్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న నయనతార ఆ తర్వాత సరోగసి ద్వారా ఇద్దరు కవలలకు తల్లి కూడా అయ్యారు. రీసెంట్ గా వీరి పెళ్లి రోజును విదేశాల్లో జరుపుకోగా దానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలను కూడా చూశాం. వీరిద్దరి మధ్య ఉండే బంధాన్ని చూసి నెటిజన్లు కపుల్ గోల్స్ అంటూ ఎన్నో వీడియోలను కూడా షేర్ చేస్తూ ఉంటారు. అలాంటి వీరిద్దరూ విడిపోతున్నారని సడెన్ గా వార్తలు రావడంతో మరోసారి నయనతార, విఘ్నేష్ పేర్లు వివాదంలోకి వచ్చాయి. బుధవారం రోజున ఉన్నట్టుండి నయనతార ఇన్‌స్టా స్టోరీ గా ఓ ఫోటోను ఎడిట్ చేసి ఆ స్క్రీన్ షాట్ ను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఆ స్క్రీన్ షాట్ లో విఘ్నేష్ చేసిన పనుల వల్ల తాను విసుగు చెందినట్టు నయనతార రాసినట్టు ఉంది. వైరల్ అయిన ఫోటోలో నయనతార ఇన్నాళ్లూ ఎంత బాధ పడిందో ననే విషయాలను రాసుకొచ్చినట్టు కనిపిస్తోంది. ఓ తెలివితక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకుంటే ఆ పెళ్లి కచ్చితం




గా పొరపాటే అవుతుందని, మీ భర్త పనులకు మీరు బాధ్యత వహించాల్సిన పన్లేదని, ఎందుకంటే మగాళ్లు ఎప్పుడూ పెద్దగా ఎదగరని, ఇక తనను ఒంటరిగా వదిలేయడం మంచిదని, మీ అందరితో నేను చాలా విసిగిపోయానని ఆ పోస్ట్ లో నయన్ పోస్ట్ చేసినట్టు ఎవరో కావాలని ఎడిట్ చేసి దాన్ని వైరల్ చేశారు. ఈ ఫోటో ఫేక్ అయినప్పటికీ చాలా మంది దాన్ని నిజమని నమ్మి విఘ్నేష్, నయన్ మధ్య చాలా సమస్యలున్నాయనుకుంటున్నారు. కొందరైతే ఈ విషయంలో విఘ్నేష్ శివన్ ను ట్రోల్ చేయడం కూడా మొదలుపెట్టారు. అయితే ఈ ఫోటో వందకి వంద శాతం నకిలీనేనని తెలియడంతో వారి ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. మరి ఈ విషయంపై నయన్ కపుల్ రెస్పాన్డ్ అవుతారో లేదో చూడాలి.

# కూలీ మూవీలో అమీర్ ఖాన్ లుక్ రిలీజ్

స్టార్ హీరో రజినీకాంత్ మోస్ట్ అవైటెడ్ మూవీ కూలీ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాను దర్శకుడు లోకేష్ కనగరాజ్ పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్ గా ప్లాన్ చేశారు. ఇప్పటివరకు ఈ సినిమా నుండి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ ప్రాజెక్ట్ పై భారీగా హైప్ ను క్రియేట్ చేసింది. దీంతో ఆటోమేటిక్ గానే ఈ సినిమాపై సాలిడ్ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాలో భారీ క్యాస్టింగ్ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ కూడా ఓ కేమియో పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. అయితే, తాజాగా ఆయన పాత్రకు సంబంధించిన అప్డేట్‌ను మేకర్స్ రివీల్ చేశారు. ఈ సినిమాలో అమీర్ ఖాన్ దహా అనే పాత్రలో నటిస్తున్నాడని.. ఆయన అల్ట్రా స్టైలిష్ లుక్‌తో కనిపించబోతున్నట్లు ఓ పోస్టర్ ద్వారా రివీల్ చేశారు. షర్ట్ లేకుండా అమీర్ ఖాన్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నాడు. చేతిలో ఓ క్లాసిక్ సిగార్‌ను పట్టుకున్న అమీర్ లుక్ ప్రేక్షకుల్లో ఆయన పాత్రపై మరింత బజ్ క్రియేట్ చేస్తోంది. ఇక ఈ సినిమాలో అమీర్ ఖాన్ పాత్ర రోలెక్స్ తరహాలో ఉంటుందని వారు ఆశిస్తున్నారు. ఈ సినిమాలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శ్రుతి హాసన్ లాంటి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 14న ఈ సినిమాని గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు. మరి ఈ సినిమా లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగమా లేదా సపరేట్ మూవీనా అనేది తెలియాలి.




# వావ్.. బిగ్ బాస్‌లోకి ఫస్ట్ AI కంటెస్టెంట్!

వరల్డ్ వైడ్ గా ఇండియన్ టెలివిజన్ స్క్రీన్ పై కూడా ఎంతో పాపులర్ అయ్యినటువంటి సెన్సేషనల్ హిట్ రియాలిటీ షోస్ లో బిగ్ బాస్ కూడా ఒకటి. అయితే బిగ్ బాస్ ఇప్పుడు వరకు పాన్ ఇండియా భాషల్లో ఆడియన్స్ ని విపరీతంగా ఎంటర్ టైన్ చేస్తుంది. అయితే ఇండియన్ టీవీ స్క్రీన్స్ దగ్గర అత్యధిక సీజన్స్ హిందీలో జరిగాయి. మొత్తం 18 సీజన్స్ కంప్లీట్ అయ్యి ఇపుడు 19వ సీజన్ కి చేరుకుంది. ఇక ఈ కొత్త సీజన్ పట్ల మరింత ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యింది. ఎందుకంటే ఈసారి సెలెబ్రిటీస్ తో పాటుగా ఒక ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో నడిచే కొత్త కంటెస్టెంట్ ని కూడా యాడ్ చేయబోతున్నారట. ఇది షో మీద చాలా వరకు ఆసక్తి రేకెత్తిస్తుంది. ఈ ఏఐ కంటెస్టెంట్ పేరు హబుబు. అరబ్ దేశానికి చెందిన తరహా భాష, వేషధారణలో ఈ ఏఐ కంటెస్టెంట్ బిగ్ బాస్ హౌస్ లో కనిపిస్తుందట. ఇది వంట చేయగలదు, క్లీన్ చేయగలదు.. ఇంకా 7 భాషల్లో కూడా మాట్లాడుతుందట. దీనితో హిందీ బిగ్ బాస్ విషయంలో ఈసారి మరింత ఆసక్తి రేగింది. అయితే ఈ సీజన్ మొదలు కావడానికి కొంచెం సమయం ఉంది కానీ ఈ గ్యాప్ లో ఈ కొత్త మూవ్ అనేది ఆడియెన్స్ మరింత ఆసక్తి రేకెత్తిస్తుంది. ఇది మరి రియాలిటీలో ఎలా వర్కౌట్ అవుతుందో చూడాలి.






# హరిహర వీరమల్లు ట్రైలర్.. పవన్ కళ్యాణ్ విధ్వంసం చూశారా?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అంతా ఎప్పుడెప్పుడా అని ఈగర్ గా వెయిట్ చేస్తున్న అప్డేట్ వచ్చేసింది. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న పాన్ ఇండియా మూవీ హరి హర వీరమల్లు ట్రైలర్ రిలీజ్ అయ్యింది. మొత్తం మూడు నిమిషాల డ్యూరేషన్ తో వచ్చిన ఈ ట్రైలర్ అభిమానులకు పూనకాలు తెప్పిస్తోంది. ఇప్పటికే చాలా సార్లు సినిమా రిలీజ్ వాయిదా పడడంతో.. మూవీ విషయంలో ఆశలు వదిలేసుకునే పరిస్థితి వచ్చింది. కానీ ఈ ట్రైలర్ తో ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టడం గ్యారంటీ అని చెబుతున్నారు. అద్భుతమైన విజువల్స్ తో అదిరిపోయింది ట్రైలర్ అనే చెప్పాలి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ డైలాగ్స్, యాక్షన్ సీన్స్ దుమ్ము లేపేసాయి. ప్రస్తుతం ఈ మూవీకి జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించగా.. ఫస్ట్ పార్ట్ స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. పవన్ కెరీర్‌లోనే మొట్ట మొదటి పాన్ ఇండియా సినిమాగా రాబోతుంది ఈ సినిమా. బ్రో సినిమా తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన సినిమా కావడంతో అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. దీంతో పవర్ స్టార్ ఫ్యాన్స్, ఇటూ మెగా అభిమానులు ఫుల్ ఖుషి అవుతున్నారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ యూట్యూబ్ లో దూసుకుపోతుంది. అంతే కాకుండా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను కూడా గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో ఏఎం రత్నం నిర్మించారు. రీసెంట్ గానే ఈ సినిమా షూటింగ్ ఫినిష్ చేసేశారు. మొదట్లో ఈ సినిమాకి క్రిష్ డైరెక్షన్ చేయగా కొన్ని కారణాలతో ఆయన సినిమాను వదిలి బయటకు వెళ్లారు. కాగా ఇప్పటికే ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. పవన్ పొలిటికల్ లైఫ్ కారణంగా పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. దాదాపు 14 సార్లు వాయిదా పడి ఆ విషయంలో కూడా రికార్డు సృష్టించింది ఈ మూవీ. కాగా ఎట్టకేలకు జూలై 24న మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తుండగా.. కీలక పాత్రలలో అనుపమ్‌ఖేర్, బాబీ దేవోల్, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు, నోరా ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త నటిస్తున్నారు. అలానే ఆస్కార్ అవార్డు గ్రహీత ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.